నాలుగు పేజీలు అ. పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 20-4-55 బుధవారం

స్థాపితము 1925 రిజిస్టర్డు H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 88

అందమైనవి మరియు ఆకర్షణీయమైన స్టాక్

వివాహములకు మరియు వినోదములకు

స్టయిల్, డిజైన్ కలరులో తరచుగా దొరుకునవి.
ఇప్పుడు దొరుకుచోటు

ఆర్. ఆర్. గోపాల్

పత్తరుఘట్టి హైదరాబాద్ (ద) ఫోన్ నెం. 4854
Khan & Sons.

డబ్బు కొట్లాటకు అగ్ని దేవుని తీర్పు!

అహ్మదాబాద్, ఏప్రిల్ 19

కొడుకుల మధ్య పోట్లాట మాన్పలేని ఒక వ్యక్తి ఆ పోట్లాటకు కారణమైన వెయ్యి రూపాయల నోట్లను తగులపెట్టాడు.

పోరాన్పూర్‌లోని బతీడాడ్‌కు చెందిన ఒక వర్తకుడు తనవద్ద గల వెయ్యిరూపాయలను తన ఇరువురు కొడుకులకు పంచదలిచాడు. పంపిణీ జరుగుతున్నప్పుడు కొడుకుల మధ్య తగాదా పెరిగింది. ఆ తగాదాను పరిష్కరించవలసిన ఆ వర్తకుడు చివరకు తగాదాకు కారణమైన వెయ్యి రూపాయల నోట్లను కొడుకుల సమక్షంలోనే అగ్నిపుల్ల గీచి నిప్పంటించి తగులపెట్టాడు. (యు.పి.ఐ)

చైనా ఏవిధ్వంసోద్యమాన్నీ తలపెట్టబోదని చౌ ఎన్‌లై హామీ

రాష్ట్ర విద్యా నలహా సంఘం

వి. డి. దేశపాండే, జి. హనుమంతరావుగార్ల విమర్శకూడా

హైదరాబాద్, ఏప్రిల్ 19

రాష్ట్ర విద్యానలహాసంఘాన్ని పునర్నిర్మించవలసినదిగా కోరుతూ యీరోజ రాష్ట్ర శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే, శాసనసభా సి. డి. ఎఫ్. పార్టీ కార్యదర్శి శ్రీ నుండవరపు హనుమంతరావుగార్లు యీ క్రింది వక్తవ్యం చేశారు.

"రాష్ట్ర విద్యా నలహాసంఘంలోని అనధికార సభ్యుల జాబితా చాల ఆశ్చర్యకరంగా ఉంది. అందులో చాలామందికి విద్యావ్యవస్థలతో సంబంధంగాని వాటిలో పనిచేసిన అనుభవంగాని లేదు. విద్యామంత్రియైన మూడపాటి హనుమంతరావు, లక్ష్మణరావుగారు, ఫజలుర్ రహమాన్, దేవులపల్లి రామానుజరావుగార్ల వంటివారు యీ విద్యా నలహా సంఘంలో లేరు. రాష్ట్రంలో తెలుగు, ఉర్దూ రాష్ట్రాలు, కన్నడ, ఉర్దూ భాషలకు సేవచేస్తున్న ప్రాంతీయ భాషాసంస్థలకు లోకమున్నాయి. వీటికికూడా ప్రాతినిధ్యం నివ్వబడలేదు. జిల్లా విద్యా నలహా సంఘాల స్థితికూడా యీ విధంగానే ఉంది. అన్ని నలహాసంఘాల్లో జరిగిన తప్పులకు కూడా ప్రాతినిధ్యం నివ్వకుండ అసెంబ్లీలో విద్యాశాఖ్రి మీమీ ఇచ్చారుగాని ఒకరిద్దరు తప్ప పి. డి. ఎఫ్. సభ్యులు ఇతర ప్రతిపక్షాల వారు యీ నలహా సంఘాల్లో కనబడరు. అందువల్ల ప్రస్తుత విద్యా నలహా సంఘాన్ని, ఇతరకమిటీలను పునర్నిర్మించి సమర్థులైన విద్యావేత్తలకు ప్రతిపక్ష సభ్యులకు వాటిలో ప్రాతినిధ్యంకల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము" (ఎ.ఎన్.ఎస్)

125 గంటల నిర్విరామ సైకిలింగ్

బొంబాయి, ఏప్రిల్ 19

శ్రీ అనంతరావు కాల్వాల్కర్ అను 22 సంవత్సరాల యువకుడు (రత్నగిరి) 125 గంటలు నిర్విరామంగా సైకిల్ త్రొక్కి క్రొత్తరికార్డు నేర్పరచాడు. తన నిర్విరామ సైకిలింగను ఆదివారం గత గురువారం మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభించి యీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు పూర్తిచేశాడు.

1952 ఒలింపిక్ ఆటలపోటీలో ఒక పోటీకి మనిషి 125 గంటలు వరుసగా సైకిలు త్రొక్కిందిగాని, ప్రతి 6 గంటలకు ఆమె 5 నిముషాలు విశ్రాంతి తీసుకుంటూ వచ్చింది. కాబట్టి ఇది నిర్విరామ సైకిలింగ్‌గా లెక్కకు తీసుకోబడలేదు.

ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ మృతకాయం

పరిశోధనలకై ప్రధానాంశములు ఇవ్వబడినవి

ప్రిన్స్‌టన్, ఏప్రిల్ 19

ప్రపంచప్రఖ్యాతి పైబడ్డ ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ జరపించిన 15 గంటల తర్వాత గత రాత్రి అంత్యక్రియలు జరిగినవి.

ఐన్‌స్టీన్ ఆదేశాన్ని అనుసరించి అతని మస్తిష్కాంశములు వేరుచేయబడి పరిశోధనల నిమిత్తమై హాస్పిటాల్‌కు పంపబడినవి. మెదడు న్యూయార్క్‌లోని మాంటిఫైరో హాస్పిటాల్‌కు పంపబడినది. అంత్యసంస్కారానికి ముందు ఎట్టిశవ ఊరేగింపు జరుపబడలేదు. (యు. పి. ఐ)

నెహ్రూ మహమదలీ చర్చలు

అవసరమైన పాక్ గవర్నర్ జనరల్ వచ్చుటకు సంసిద్ధత

కరాచి, ఏప్రిల్ 19

కాశ్మీర్ మరియు ఇండియా పాకిస్థాన్‌లమధ్యగల తక్షణ వివాదాంశాలనూర్చి వచ్చేనెల భారతప్రధానితో పాకిస్థాన్ ప్రధాని సంప్రదింపులు జరుపుటకై వచ్చునట్లు అతని పెంటు పాకిస్థాన్ గవర్నర్ జనరల్‌వచ్చే అవకాశమున్నదని తెలుస్తున్నది.

గవర్నర్ జనరల్ ఆరోగ్యం అనుసరించి మహమదలీకూడా గవర్నర్ జనరల్ తన పెంటురావడం అవసరమని భావించిన ఇతను రావచ్చును. ఈ సమయమై బాండుంగ్‌లోజరుగుచున్న ఆఫ్రికా ఆసియా మహాసభకుండి మహమదలీ వచ్చినతర్వాత తుదినిర్ణయం తీసుకొనబడుతుంది.

(యు. పి. ఐ.)

క్రొత్త పరిశ్రమలకై స్కీములు

వివరముల సేకరణకై ఉపసంఘ నిర్ణయం

హయిద్రాబాద్ ఏప్రిల్ 19

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద పరిశ్రమలకై స్కీములు సిద్ధం చేయు రాష్ట్రప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ బోర్డు సబ్‌కమిటీ ఇటీవల రాష్ట్ర జాతీయ పరిశ్రమల మంత్రి నాయకరావు విద్యాలంకార్ అధ్యక్షతన సమావేశమైనది. ఇది పరిశ్రమల స్థాపనలో అనక్తిగలవారందరికి ఈ నెల 22 వ తేదీలోగా సర్క్యులర్ల పంపనిచ్చియుంచినది.

ఈ ఉపసంఘం జిల్లాలలో స్థాపింపదలుస్తున్న పరిశ్రమలు అక్కడలభించు ముడిసరుకుల వివరాల తెలుపుకొనవలసి స్తున్నది. (ఎ. ఎన్. ఎస్)

ఎ.ఐ.ఆర్‌లో పోర్చుగీసు ప్రసారాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

ఈవేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్ సమాచార్య శాఖల మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ ఏప్రిల్ 16 నుండి ఆలిండియా రేడియో పోర్చుగీసు భాషలో కూడా ప్రసారాలు ప్రారంభించినట్లు తెలిపారు.

మరో ప్రశ్నకాయన జవాబిస్తూ కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు 1954లో 2405 ఫిల్ములకు సర్టిఫికెట్లు ఇచ్చిందనీ వీటిలో 1714 తెలుగు ఫిల్ములు ఉన్నాయనీ కూడా తెలిపారు.

పి. ఎస్. పి. నుండి డా॥ గిద్వానీ రాజీనామా

తిరిగి కాంగ్రెస్‌లోచేరే తలంపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

లోకసభలోని పి ఎస్.పి. సభ్యుడు డా॥ చోయితరాం గిద్వానీ నేడు తన పి. ఎస్. పి. సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

డా॥ గిద్వానీ పి.ఎస్.పి.లో చేరకపూర్వం సింధ్‌లో ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్తగా ఉండేవారు. తిరిగి ఆయన ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరదలుస్తున్నారు. (యు.పి.ఐ)

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

రాష్ట్రభాష ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 19

దక్షిణ భారత హిందీ ప్రచారసభవారు గత ఫిబ్రవరిలో జరిపిన రాష్ట్రభాష పరీక్షలో హయిద్రాబాద్‌కు, ఆంధ్రరాష్ట్రం, మద్రాసు నగరాలు కాక ఇతర భాగాలకు సంబంధించిన ఫలితాలని క్రింద ఇస్తున్నాం:

హైదరాబాద్ ఫలితాలు:

ప్రథమ శ్రేణి: 2726

ద్వితీయ శ్రేణి:

2661 నుండి 63 65 71 75 నుండి 77 80 84 నుండి 88 93 95 నుండి 99 2701 నుండి 3 6 నుండి 11 13 నుండి 15 17 19 20 22 24 27 35 నుండి 37 42 45 49 50 53 నుండి 56 60 61 67 అండ్ 69.

ఇతర ప్రాంతాలు:

ద్వితీయ శ్రేణి:

2775 77 78 83 99 2800 1 5 నుండి 7.

లండన్ పత్రికల సమ్మె విరమణ

25 రోజుల తర్వాత

లండన్, ఏప్రిల్ 19

లండన్‌లో వార్తా పత్రికల సమ్మె నేటితో అంతమైంది. నేడు ప్రొప్రయిటర్లకు మెయింటెనెన్స్ అండ్ ఎలక్ట్రికియన్ల యూనియన్‌కు మధ్య ఒడంబడిక కుదిరింది.

కాగా గురువారంనుండి యథాప్రకారం పత్రికలు వెల్వడుతాయి.

ఈ లండన్ పత్రికల సమ్మె 25 రోజులుగా సాగుతూ వచ్చింది. [యు. పి. ఐ]

ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు తుక్లీన్ బృతికి సంతాపాన్ని తెల్పిస్తూ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనశాల ఉద్యోగులు శోకసభ జరిపారు.

1957 నాటికి భూమి సమస్యా పరిష్కారం

జరిగేట్లు చూడాలని భూదానోద్యమ వార పరిసమాప్తి సభలో స్వామిజీ విజ్ఞప్తి

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

హయిద్రాబాద్ శాసనసభాస్పీకర్ శ్రీ శ.ఎస్.వైద్య అధ్యక్షతన గత సాయంకాలం మేడిపల్లిలో హయిద్రాబాద్ జిల్లా భూదానసమితి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభయందు 500 మంది భూదానోద్యమానికై హృదయపూర్వకంగా కృషిచేస్తామని ప్రతిజ్ఞనైకొన్నారు.

శ్రీ వైద్య తన ఉపన్యాసంలో హయిద్రాబాద్‌లో ఆచార్య భావే నాయకత్వాన ప్రారంభమైన భూదానోద్యమం దేశమంతా విస్తరిల్లిన చరిత్రను ప్రస్తావించి హయిద్రాబాదు యీవిషయంలో వెనుకబడియుండదని యువజనులనుద్దేశించి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత కార్యకర్తలదని ఉద్బోధించారు.

శ్రీ యిం తం లు దామోదరదాస్ ముంజాలా, హరిశ్చంద్రప్రహేజా, ఉమ్మెత్తల శేషరావు, లోదనదాస్ మదన్, శ్రీమతి నంగంలక్ష్మీబాయిగార్లుకూడా ప్రసంగించారు.

మేడిపల్లి (ఇబ్రాహింపట్నంవద్ద) లో నిన్న భూదానవర్కర్ల శిబిరం ప్రారంభమైంది. దేశప్రగతి భూదానోద్యమ విజయంపై ఆధారపడియుందనీ అందువల్ల కార్యకర్తలు నిర్విరామంగా కృషిచేసి ఇంటింట భూదానోద్యమ ప్రభావాన్ని నెలకొల్పాలని ఆచార్య భావే కార్యదర్శి శ్రీ దాదోదరదాస్ ముంజాలా ఉద్బోధించారు. భూదానోద్యమ ప్రయోజనాలను గుర్తించిన ప్రజలనుండి కార్యకర్తలు సహాయసహకారాలతో పనిచేయాలని ఆయన కోరారు.

హయిద్రాబాద్ జిల్లా భూదాన సమితి ఆధ్వర్యాన యీ కార్యకర్తల శిబిరం జిల్లా వివిధప్రాంతాలనుండి వచ్చిన 40 మంది వర్కర్లతో పారంభించబడింది. శ్రీ సురుదరణదాస్ నాయకత్వాన యీ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

స్వామి రామానందతీర్థ అధ్యక్షతన నిన్న హయిద్రాబాద్ హనుమత్‌గంజులో జరిగిన బహిరంగసభతో భూదాన వారోత్సవాలు సమాప్తమయ్యాయి. నగరంలోనిర్వహింపబడిన కార్యక్రమాలను శ్రీ బిందిచంద్ చౌదరి తెలియజేశారు.

పి.సి.సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుగారు మాట్లాడుతూ తెలంగాణాలో కమ్యూనిస్టుల పోరాటం, ప్రజలపై దానివలన జరిగిన పరిణామాలు మున్నగునవి దర్శించారు. భారతీయ సమాజవ్యవస్థపాన్ని మార్చేందుకు పోరంబల్లిలో ఆచార్య భావే ప్రారంభించిన భూదానోద్యమాన్ని ఆయన అభినందించారు. కాంగ్రెస్ సంస్థ భూదానోద్యమానికి పూర్తిసహకారం ఇవ్వగలదని ఆయన హామీఇచ్చారు.

శ్రీ రాజకృష్ణధూత్ భూదానోద్యమ పరిణతినిగురించి ప్రసంగించి శ్రీయుతులు జె. వి. నరసింగరావు, డా॥ మేల్కోటే, శ్రీశరభాజీనాయక్, డా॥బిదికర్, బిందిచంద్ చౌదరిమున్నగువారు సంపత్తి దానమిచ్చినట్లు ప్రకటించారు.

స్వామి రామానందతీర్థ ఉపన్యసిస్తూ భూదానోద్యమం శుద్ధి ఉద్యమమని అన్నారు. మారుతున్న పరిస్థితుల్ని గమనించి ప్రస్తుతి ప్రతీపంభనమనీకైక పరిష్కారమార్గంగా సాగిన ఆ చార్య భావేగారి అనుసరించవలసిందిగా స్వామీజీ ఉద్బోధించారు. భూదానయజ్ఞ విషయములో రహస్యమూసిన పరిష్కారమార్గం-బలప్రయోగంతో కూడినది కాదు-నిర్దుష్టం కాదు. భారతదేశంలో నూనలున ఆర్ద్రహృదయానికి విజ్ఞప్తిచేసి తత్వం మార్చేపద్ధతి అనుసరణీయం. నేను నాయకత్వజ్ఞేవం యీఉద్యమానికై పనిచేయదలిచాను. 1957 నాటికల్లా భూదానయజ్ఞ పరిష్కారమయ్యేట్లు ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు - ముందుకు వచ్చిపనిచేయాలనిస్వామీజీఅన్నారు.

తర్వాత స్వామీజీ వచ్చిన భూదానోద్యమ ప్రతిజ్ఞను ప్రజలు పఠించారు. (ఎ.ఎన్.ఎస్.)

వ్యవసాయ ప్లానింగ్ శాఖ మంత్రి

డా॥ ఎం. చెన్నారెడ్డి గారు 21 వ తేదీన బయలుదేరి ఉస్మానాబాద్, బీడ్, బిదర్ జిల్లాలలో పర్యటించి 29న తిరిగి నగరానికి వస్తారు.

బాండుంగ్ సమావేశ విజయమాన్ని కోర్తూ

చైనాప్రధాని ప్రసంగం

బాండుంగ్, ఏప్రిల్ 19

ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్లీనరీ సెషన్‌లో నేడు చైనా ప్రధాని చౌ ఎన్ లై మాట్లాడుతూ చర్చించినప్పటికీ లాభంలేని వివాదాలలో సమయాన్ని వ్యర్థపుచ్చడానికి ఇష్టంలేక తాము బాండుంగ్ సమావేశంలో ఫార్మోజా సమస్యనుగాని, యునోలో చైనా సభ్యత్వ సమస్యనుగాని ప్రతిపాదించదలచలేదని తెలిపాడు.

చౌ ఎన్ లై నేడు 12 నిముషాలు మాత్రమే మాట్లాడాడు. ఆతడు వేదికపై నిలువగానే హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. ఆతని ప్రసంగపు ఇంగ్లీషు తర్జుమాను దుబాసీ చదివి వినిపించాడు.

చాంగ్‌కైషేక్ ఉత్తర్వులపై చైనా, బర్మా సరిహద్దు ప్రాంతాల్లోగిల్లికజ్జాపెట్టుకొనే తరహావారు మనలనున్నారనీ బర్మా చైనాలమధ్య స్నేహ సంబంధాలే ఉన్నందున యీ సమస్యను బర్మా పరిష్కరించగలదని విశ్వసిస్తున్నాననీ చౌ ఎన్ లై అన్నాడు. చౌ ఎన్ లై తన ప్రసంగంలో యీ క్రింది అంశాలను పేర్కొన్నాడు:

(1) ఆసియాల్లో కొద్దిపాలి లేదా లుకప్ప ఆసియా, ఆఫ్రికా ప్రజలకుమేలు అభిప్రాయభేదాలేమీ లేవు. (2) నైతికబలం ఉన్నప్పటికీ ఏ వివాదవిషయంగా యీ సమావేశంలో చర్చకు తేబడదు. (3) చైనా గడ్డమీద కాక ఇతరప్రాంతాన్న చైనీయుల స్థాయినుతరించిన సమస్యలన్నింటినీఆయాదేశాలతో ఒడంబడికల ద్వారా చైనా పరిష్కరించుకోడానికి సిద్ధమే. విదేశాల్లోని చైనీయులుఆయాదేశాలవారితో కలిసిమెలిసి ప్రవర్తించాలి. (4) ఏవిధ్వంస ఉద్యమాన్ని చైనా తలపెట్టదు. (5) చైనా నివసిస్తున్న మైనారిటీ జాతులను సమ్మేళన పరచడానికి చైనా సిద్ధమే. (6) "పెదుళ్ళ తెరలు అంటూ ఏమీ లేదు.

ఆసియా ఆఫ్రికాల్లో కలోనియలిజం నశించలేదు. ప్రాచ్యజాతిస్థానే పాశ్చాత్యకలోనియలిజం కూడా లేర్పడుతున్నాయని చౌ పేర్కొన్నాడు. చైనా ప్రధాని ప్రసంగంలో ఇంకా యీ క్రింది అంశాలున్నాయి:

"కొరియా యుద్ధవిరమణ తర్వాత జెనీవాసభద్వారా జాతిస్వాతంత్ర్యపు హక్కు పాలిపడినకొరియా ఇండోచైనా యుద్ధవిరమణ సంభవించింది. దీనితో అంతర్జాతీయతీవ్రత కొంత సడలి ముఖ్యంగా ఆసియాప్రజల్లో ఆశచిగురించింది. అయినా జెనీవాసభ ఉద్దేశాలకు విరుద్ధంగా అనేకసంఘటనలు జరిగాయి. ప్రపంచశాంతికి విఘాతం కాకుండ, జెనీవా ఒడంబడికలు పూర్తిగా ఎవరి అటుంకం లేకుండా అమలుజరుపబడవలసినవిగా ఉన్నాయి. కనుక్యూయల్ పరిపాలనకు అనేక సంవత్సరాలుగా లోనైన అనేక దేశాలింకా కోలులోలేదు. కాబట్టి చైనా రాజకీయ స్వాతంత్ర్యముతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా కోరుకున్నది. ఇతర ఆసియా ఆఫ్రికా రాజ్యాలవలనే స్వతంత్ర సర్వతంత్రాధికారాన్ని పెంపొందించుకొనేందుకు చైనాకూడా ప్రపంచశాంతిని కాంక్షిస్తున్నది. అంతర్జాతీయంగా పెద్దరాజ్యాలైనా చిన్నరాజ్యాలైనా, బలవంతమైన రాజ్యాలైనా బలహీనమైనవైనా సమానహక్కుల సమభావించాలి. స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న టూనీషియా, అల్జీరియా, మొరాక్కో మున్నగు దేశాలప్రజలు బలవంతాన అణచబడుతున్నారు. దక్షిణాఫ్రికాలో జాతివిద్వేష విధానం అంతమొందలేదు. అరబ్ రాజ్యాల సమస్యలు ముఖ్యంగా పాలస్తీనాసమస్య పరిష్కారంకాలేదు. సూయజ్ కాలువ ప్రాంతంపై ఈజిప్టు సార్వాధికారం, పెట్రోలియంకంపనులపై ఇరాన్ కంట్రోలు, గోవాపై భారతదేశంతక్కువ చేయక ఇరాన్‌పై ఇండోనీషియాల్లో మున్నగు సమస్యలన్నీ ఆసియా ఆఫ్రికా రాజ్యాల సామర్థ్యాన్ని సంపాదించినవి. ఫార్మోజా విముక్తిని గూర్చిన చైనాకోరికను న్యాయప్రియులైన ప్రజలంతా హర్షిస్తున్నారు. కొందరు విదేశీయులు మాత్రమే చైనాకు ఇతర ప్రపంచానికి శుద్ధ ఘర్షణపడలం విర్పాటుచేస్తున్నారు. ఈపరిస్థితుల్లో జరుగుతున్న బాండుంగ్ సమావేశంలో యీవంతం కావాలని ఆశిస్తున్నాము."

మధ్యలో సభ్యులు వేసినప్రశ్నలకు కూడా చౌ ఎన్ లై సమాధానాలిచ్చాడు.

ఇతర ప్రసంగాలు

ఈవేళ బాండుంగ్ సమావేశంలో కలోనియలిజాన్ని నిరసిస్తూ, ప్రపంచశాంతికి సాంస్కృతికార్థిక సహకార మొక్క మార్గంగా పేర్కొంటూ, కమ్యూనిజాన్ని ఖండిస్తూ అమెరికాను జలకరుస్తూ పలువురు ప్రసంగాలు చేశారు. ఫిలిప్పీన్స్ ప్రతినిధి కాల్లాస్ రోమూలో కమ్యూనిజాన్ని ఖండించి అమెరికాను ప్రస్తుతించాడు. ఎథియోపియన్ ప్రతినిధి ఆటోయిమూడె కెస్సా కలోనియలిజాన్ని ప్రతిఘటిస్తూ తమ దేశం యు. ఎన్. ట్రస్టీషిప్ గౌరవిస్తున్నదని తెలిపారు. జోర్డాన్ ప్రతినిధి పలాదేసాలా ఇజ్రాయిల్ దురాక్రమణ విధానాన్ని ఖండించాడు. లావోస్ ప్రధాని కాట్ డి. సస్సోరిత్ పంచశీల సిద్ధాంతాన్ని బలపరుస్తూ శాంతి ప్రశాంత నిర్మాణానికి తాము తోడ్పడతామన్నారు. సాంస్కృతికార్థిక సహకారాన్ని జపాన్ ప్రతినిధి ఉకాసకీ కోరాడు. నేపాల్ ప్రతినిధి సాహాగ్ సింగ్ కాలోనియలిజాన్ని ఖండించాడు. లిబియన్ ప్రతినిధి మహమ్మద్ బే సూంటాస్సార్ పాలస్తీనాలో అరబ్ శ్లేష్మాను గురించి టూనీషియా, మొరాక్కో, అల్జీరియాల్లో ఫ్రెంచి కలోనియల్ పాలనను గురించి మాట్లాడాడు. నేటి సమావేశంలో పాక్ ప్రధాని మహ్మద్ అలీ కూడా ప్రసంగించాడు. (యు.పి.ఐ)

సైనిక శిక్షణ

5,000 మంది హైదరాబాదీయులకు ఒక సంవత్సరంలో

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

హయిద్రాబాద్ రాష్ట్ర వాసులైన 5,000 మంది దృఢకాయులైన యువకులకు త్వరలోనే జాతీయ స్వచ్ఛంద దళంలో చేరే అవకాశం లభించనున్నది. తద్వారం అఖిలభారత ప్రాంతీయకరణ రక్షణ శాఖ మంత్రిత్వం వారిచే స్వయంహిండబడుతుంది. మొదటి రెండు క్యాంపులు 1955 మే 1వ తేదీ నుంచి ఔరంగాబాదు, రాయచూరులలో జరుగుతాయి. కార్యక్రమ వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. ఔరంగాబాదు, రాయచూరు 1955 మే నుంచి 31 వరకు 2. బాంబేవారి 1955 జూన్15 నుంచి జూలై15వ తేదీవరకు 3. నిజాంబాదాదు, గుల్బర్గా 1955 ఆగస్టు 1నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు 4. వరంగల్, బీదర్ 1955 అక్టోబర్ 1 నుంచి 31వ తేదీవరకు 5. కరీంనగర్, ఉస్మానాబాదు 1955 నవంబరు 15నుంచి డిసెంబరు 15 వ తేదీ వరకు.

పైన పేర్కొనబడిన 10 క్యాంపులలో ప్రతిదానిలో 500మందికి ప్రాథమిక సైనిక శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ క్యాంపులలో చేరగోరేవారు ఆయా క్యాంపులకు సంబంధించిన జిల్లా కలెక్టర్లకు తమ పేర్లను చిరునామాలను పంపుకోవచ్చును.

ఈ పథకంలోని ఉద్దేశం దేశరక్షణకై సైనికులను తయారుచేయడం కాదు. సైనికశిక్షణ ద్వారా ప్రజల్లో క్రమశిక్షణను అలవర్చడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడం ఈపథకంగా శిక్షణ పొందేవారు సైనిక లేక ఇతర నిర్బంధ సేవకు సంబంధించినవారు కానందువల్ల శిక్షణపొందేవారిని జాతీయ సేవా కార్యక్రమాలలో వినియోగించడానికి దూడా ఈశిక్షణ ఉపకరిస్తుంది.

ఈశిక్షణలో రైఫిల్ పేల్చడం, ఆయుధాలు లేకుండా డ్రిల్, వ్యాయామ శిక్షణ ప్రాథమిక ఫీల్డు ఇంజనీరింగ్ చేరి వున్నాయి. రెండు విధాలుగా విద్యాసంబంధములు కూడా నిర్వహించబడుతాయి. ఒకటి అక్షరాస్యులకు రెండవది నిరక్షరాస్యులకు. నిరక్షరాస్యుల తరగతిలో హిందీ బోధించబడుతుంది.

అక్షరాస్యుల తరగతిలో పంచవర్ష ప్రణాళిక, కమ్యూనిటీ ప్రాజెక్టులు, గ్రామ పంచాయితీలు, జిల్లాపరిపాలన, రాష్ట్ర) కేంద్రప్రభుత్వాలతీరులు మొదలగు విషయాలపై ఉపన్యాసాలివ్వబడుతాయి. ప్రథమచికిత్సతరగతులలో గాయాలు, పాముకాటు విషపురుగు, లంగాలు తొలగుట, కాలుట్లు, వడదెబ్బ, పాము ఇతర విషక్రిములకాట్లు మొదలగు నిత్యదినితంలో తటస్థపడే వాటికి చికిత్సావిధానం బోధించబడుతుంది.

క్యాంపులు జరిగే 30 రోజులలోపు శిక్షణపొందేవారికి ఉచితంగా ఆహారం, దుస్తులు వైద్య చికిత్స సౌకర్యాలు కల్పించబడుతాయి. శిక్షణ పూర్తి అయ్యాక జేబుఖర్చుల నిమిత్తం నెలకు 15 రూపాయల చొప్పున వారికి ఇవ్వబడుతుంది.

నెహ్రూపై దక్షిణ ఆఫ్రికా ప్రధాని అభాండాలు

ఆఫ్రికాను భారతీయులతో నింపాలని నెహ్రూ ఎత్తువేస్తున్నాడట

కేప్‌టౌన్, ఏప్రిల్ 19

గతరాత్రి దక్షిణాఫ్రికా శాసనసభలో మాట్లాడుతూ ప్రధాని శ్రీ. జి. స్ట్రీడాం భారత ప్రధాని పండిత్ నెహ్రూను తీవ్రంగా విమర్శించాడు.

ఇటీవలగా నెహ్రూ ఒక ప్రసంగంలో దక్షిణాఫ్రికాపై పూర్తి శాసనాధికారాన్ని గ్రేట్ బ్రిటన్లు నెహ్రూ గొంతెమ్మ కోర్కెల్లో ఈ ప్రసంగాంశం ఒక భాగం మాత్రమే అయినట్లు స్ట్రీడాం మాట్లాడాడు. ఆసియా మరియు ఆఫ్రికాలనుండికూడా బలోపేతులనుండి తెచ్చి వలసదేశాలనుండి ఇండియాలో మిగిలి మీరుకున్న జనభాను ఆఫ్రికాకు తరలించాలని నెహ్రూ ఎత్తువేస్తున్నాడని దక్షిణాఫ్రికా ప్రధాని ఆరోపించాడు. (యు-పి-ఐ)

37 వేల కరెన్సీనోట్ల దగ్ధం

గ్రామంలో కొంతభాగం కాలినందువల్ల

లక్నో, ఏప్రిల్ 19—

ఇర్కాతికి 18 మైళ్ళ దూరంలో ఉన్న జైలేతన గ్రామం నగభాగము గత ఆదివారంనాడు పరుగుపుట్టి అయినది. నలుబదినుడేసెలు కాలినవి. 37 వేల కరెన్సీనోట్లు కాయితములు ఆహారధాన్యం కాలిపోయినవి. ఈ ధాన్యంవిలువ రు. 150 వేలు ఉంటుంది. (యు. పి. ఐ)

పారిస్ ఒడంబడికలు

డేనిష్ పార్లమెంటు ఆమోదం

కోపన్‌హేగన్, ఏప్రిల్ 19

పారిస్ ఒడంబడికలకు నేడు 145 ఓట్లు అనుకూలంగా 24 ఓట్లు ప్రతికూలంగా పొందిన డేనిష్ పార్లమెంటు ఆమోదించింది.

రహస్యంగా ఫార్మోజా సమస్యపై చర్చ

బాండుంగ్ సమావేశ సందర్భంగా

బాండుంగ్, ఏప్రిల్ 19

ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశంలో రహస్యంగా ఫార్మోజాసమస్య చర్చింపబడగలదని ఈదర్భలో కమ్యూనిస్టు చైనా, కొలంబో రాజ్యాలు (ఇండియా, సిలోన్, పాకిస్థాన్, ఇండోనీషియా, బర్మా) నీటో రాజ్యాలు రెండు (థాయిలాండ్, ఫిలిప్పీన్లు) మాత్రమే పాల్గొంటాయనీ వేడు అధికారికంగా తెలియవచ్చింది.

సిలోన్ ప్రధాని సర్ జాన్‌కోటేలావాలా కోరికపై యీ రహస్య సమావేశం ఏర్పాటుపుతున్నది. ఈ రహస్య చర్చల ప్రథమ సమావేశం రేపుదయం జరుగుతుంది.

కర్ణాటక రాష్ట్ర నిర్మాణం

మైసూరు నాయకులతో కలియుటకు బొంబాయి నుండి ప్రతినిధి వర్గం

బెంగ్లూర్, ఏప్రిల్ 19

బొంబాయి రాష్ట్రపు కర్ణాటక ప్రాంతానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శాసన సభ్యులతో కూడుకొన్న ఐదుగురు సభ్యుల ప్రతినిధివర్గం బొంబాయి, హయిద్రాబాదు, మద్రాస్ రాష్ట్రాలు మరియు కూర్గు లోగల కర్ణాటక ప్రాంతాల కలిపి ప్రత్యేక కర్ణాటక రాష్ట్ర నిర్మాణానికి అనుకూలంగా సుద్దతుకు సంపాదించుటకు ఇక్కడికి వచ్చినది.

ఈ ప్రతినిధి వర్గమునకు కర్ణాటక పి.సి.సి. అధ్యక్షులు సి. జె. అంబ్లీ నాయకుడు. బొంబాయి డిప్యూటీ ఆరోగ్య మంత్రి పి.డి. జట్టి; బెల్గాం డి.సి.సి. అధ్యక్షుడు అనగరు. కె. పి. సి.సి. సభ్యుడుగా ఎస్.సిద్దప్ప సభ్యులు. ఈ ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చుటతోనే వివిధ పక్షములతో సంప్రదింపుల ప్రారంభించినది. కె. పి. సి. సి మాజీ అధ్యక్షులు ఎస్. నిజలింగప్ప, మైసూర్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మెన్ కె. జి. భాష్యం, స్పీకర్ హెచ్.ఎస్.రుద్రప్ప, డిప్యూటీస్పీకర్ ఆర్. చెన్నకిర్మయ్యలు ఈ ప్రతినిధి వర్గం కలసిన వారిలో ముఖ్యులు.

మూడునాలుగు రోజులు ఈ ప్రతినిధివర్గం ఉంటుంది. ఇంకా మైసూర్ ముఖ్య మంత్రిని ఇతర మంత్రులను శాసన సభా సభ్యులను కలుస్తుంది.

(యు-పి-ఐ)

వాగెన్ దొంగలు

రైల్వే పోలీసులచే కాల్పులు

షోలాపూర్, ఏప్రిల్ 19

ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలోగల బాలా స్టేషన్ రైల్వే యార్డులో రైల్వేపోలీసులు కాల్పులు సాగించినందువల్ల ఇద్దరు దొంగలు పారిపోయారు. ఒకరు గాయపడినారు. యార్డులోనున్న ఒక వాగెన్‌పై బ్రద్దలుకొట్టి దాదాపు 20 మందిగల సాయుధ దొంగలబృందం పహారాలను అవహరించి ప్రయత్నించగా రైల్వేపోలీసు కాల్పులు జరుపవలసివచ్చినది. పోలీసులు ఈ సందర్భములో ఒకరిని అరెస్టుచేశారు సూ. సా.

యు. పి. ఐ

కంటి పరీక్ష మరియు కంటి అద్దములు కొనుటకు ఈక్రింది అడ్రసు జ్ఞాపకముంచుకొనుడు

మేనేజర్ మోరుం మరియు కార్ఖానా
డాక్టర్.యస్.ఎం.ఒక్షేమ్‌గారు
కంటి వైద్యులు మరియు కంటి అద్దముల నిపుణుడు.
సుల్తాన్‌బజార్ హైదరాబాద్.దక్కన్.
ఫోన్‌నెం. —— 5277.

:—హెడ్ ఆఫీసు:—
"జనతా ఆప్టిషన్స్
నిజాంషాహీరోడ్
హైదరాబాదు—(ద)

స్థాపితము 1920 సంవత్సరం
కుప్పుస్వామిపిల్లై
సమస్త చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స.
కేట్లాను, సలహా ఉచితము,
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
హెడ్‌ఆఫీసు గోపాలపురం,
తూ. గో. జిల్లా.
(దయా) తణుకు
బ్రాంచి:3560,కింగ్స్‌వే,సికింద్రాబాద్

ఉన్నత నం॥ వైశ్రీ బి॥ శ్రీయోగకా రా. 10-53 పూ భా6-27 సా వ3-48 మే 5-22 వరకు

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఏప్రిల్ 20

బుధవారము

ప్రదేశ కాంగ్రెసు

హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారు ప్రదేశ కాంగ్రెసులోని విభేదాలనన్నింటిని అంతరింపజేసి ఐక్యతను పెంపొందింపజేయుటకై సర్వశక్తులా ప్రయత్నిస్తున్నట్లు వారు పత్రికా విలేఖరులకు తెలియజేసిన విషయాల వల్ల స్పష్టమౌతున్నది. హైద్రాబాద్ కాంగ్రెసు నాయకులందరు ఇదే విధంగా ప్రవర్తించిన యెడల యే ప్రతిపక్షం కూడ కాంగ్రెసు నెదిరించే ధైర్యం చేయజాలదు.

శ్రీ నాయర్ సలహాను పాటించి, ప్రదేశ అధ్యక్షయెన్నిక సమయంలో శ్రీ మల్లప్పను బలపరచిన శ్రీ వీరేంద్ర పాటిల్‌ను మూడవ కార్యదర్శిగా నియమించి శ్రీనర్సింగరావుగారు చక్కని సంప్రదాయాన్ని యేర్పాటు చేసినారని చెప్పవచ్చును. ఈ చర్యవల్ల అనుమానాలన్నియు నశించి ప్రదేశ కాంగ్రెసు ద్విగుణీకృత ఐక్యతతో ముందంజ వేయగలదని మేము ఆశిస్తున్నాము. శ్రీ వీరేంద్ర పాటిల్ ప్రజా స్వామ్యము యొక్క మూల సూత్రాలను పాటించే విధానాన్ని అగ్రనాయకులకు బోధించుట గమనించదగిన విషయం. యువకుడై తగు విద్యార్హత కలిగి యుండి ఉత్సాహవంతుడైన కార్యకర్త శ్రీవీరేంద్రపాటిల్. వీరి నియామకం వలన యితర కార్యదర్శులపై కొంత భారం తగ్గి ఒక్కొక్క కార్యదర్శి ఒక్కొక్క ప్రాంత వ్యవహారాలను నిర్వహించవచ్చును.

మ. త్రివర్గం మరియు ప్రదేశ కాంగ్రెస్ మధ్య సహకారమేర్పడుట అవసరం. ఒకే సంస్థ యొక్క రెండు విభాగాలు కలసి మెలసి పనిచేయుట సంస్థ శ్రేయస్సు దృష్ట్యా కోరదగిన విషయము. ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి మరియు మంత్రి ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు ప్రతి వారం ఒకసారి సమావేశమై అన్ని విషయాలు చర్చించవలెనని ఒక సంవత్సరం క్రితమే అంగీకరించబడి యుండెను. కాని యిది నేటివరకు ఆచరణలోనికి రాలేదు. లోగాఢిల్లీలో జరిగిన వివిధ ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో నిట్టి సంయుక్త సమావేశాల ఆవశ్యకత గుర్తింపబడింది. ఇట్టి సమావేశాలు జరుపుటకు సంసిద్ధతను వెల్లడించిన శ్రీ నర్సింగ రావుగారి ప్రతిపాదనను ముఖ్య మంత్రిగారు త్వరలో అమలు పరచుట అవసరం. ఈ పుభయులు కోరినా కోరకపోయినా యిట్టి సమావేశాలు జరుగవలసిందే. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఆదేశాన్ని పాటించక తప్పదు. ఇట్టి సంయుక్త సమావేశాల వల్ల స్వల్పమైన విభేదాలు అప్పటికప్పుడే తొలగి అవకాశమేర్పడగలదు. ఈ సమావేశాల వల్ల సుముఖంగా లేని వారికి విభేదాలు తొలగించే అభిప్రాయంలేదని భావించవలసి వస్తుంది.

నెలకొక పర్యాయము మంత్రిమండలి మరియు ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు సమావేశమై అన్నివిషయాలు చర్చించుట గూడ యిదివరకు అంగీకరించిన విషయమే. ఈ సమావేశాలు కూడ జరిపించుటకు శ్రీ నర్సింగ రావుగారు చేయుచున్న ప్రయత్నంహర్షింపదగియున్నది.

మేయర్లయెన్నిక

హైద్రాబాద్, సికింద్రాబాద్ పుభయ కార్పొరేషన్ల నూతన మేయర్ల యెన్నిక జరిగింది. హైద్రాబాద్ కార్పొరేషన్‌కు మిస్టర్ షహాబుద్దీన్ అహ్మద్ ఖాన్ మరియు సికింద్రాబాద్ కార్పొరేషన్‌కు శ్రీ అనంత రంగపాండు గారు యెన్నుకోబడినారు. ఈ పుభయులను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. వీరిహయాములోనే తిరిగి కార్పొరేషన్ల యెన్నికలుజరుగనున్నవి. అందుచే వీరిపై విశేషమైన బాధ్యతయున్నది. రానున్న యెన్నికలలో వీరి కార్య నిర్వహణ యొక్క ప్రభావం వడునని చెప్పకతప్పదు. హయిద్రాబాద్ కార్పొరేషన్ వారు ముస్లింను యెన్నుకొని సత్సాంప్రదాయాన్ని యేర్పాటు చేసినారు. హరిజనులు అధికంగా మున్న సికింద్రాబాద్‌లో ఒక హరిజనుణ్ణి యెన్నుకొని సత్సాంప్రదాయాన్ని యేర్పాటు చేసి బాగుచెడిది.

మహాదలీ ఏడు అంశాల కార్యక్రమం

బాండుంగ్ సమావేశంలో ప్రతిపాదన

బాండుంగ్, ఏప్రిల్ 19

బాండుంగ్ సమావేశానికి శోభాయమానంగా ఉండుటకై నేటి సభలో పాకిస్థాన్ ప్రధాని మహమ్మదలీ ఏడు అంశాలతోకూడుకొన్న ఒక కార్యక్రమాన్ని సూచించారు.

ఈ కార్యక్రమంలోని 7 అంశాలు ఇవి: [1] రాజ్యాల పరస్పర సార్వభౌమత్వాన్ని ప్రాంతీయసమగ్రతత్వాన్ని గుర్తించడం. [2] మహాసభలోని అన్ని ప్రతినిధివర్గాలగుర్తింపు [3] ఒక దేశపు అంతరంగిక వ్యవహారాలలో కండువది జోక్యంకల్పించుకొనకుండుట. [4] మహాక్రమణ వ్యతిరేకత. [5] స్వీయ మరియు సమష్టి రక్షణ హక్కు ప్రజల స్వయం నిర్ణయ హక్కు. [7] రాజ్యాలు అన్ని వివాదాల శాంతియుతమైన సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవుట.

ఆసియా ఆఫ్రికాయొక్క ఈ రాజ్యాలు తమను ఒకకూటమిగా భావించక మిగతా ప్రపంచ రాజ్యాలతో సన్నిహిత్వమును కలిగిఉండవలెనని కోరారు. పాక్ ప్రధాని.

పాకిస్థాన్ ప్రధాని సామ్యోన్నతత్వం పూతదైపోయినదని ఈ సమావేశానికి పద్నాలుగు రాజ్యాలన్నీ తమ భూగోళాలలో ఎక్కడా వలసతత్వంలేకుండా చేయాలని కోరారు.

ఈ దేశాలలో ఇతర రకములయిన వలసతత్వాలు ఏర్పడకుండా ఈమహాసభ నిరోధించాలని మహాసభ ప్యాలస్టయిన్ ట్యూనీషియా మొరాక్కో అల్జీరియా సమస్యల చర్చించాలని అణుఅస్త్రాలు, అణుశక్తి, శాంతియుతప్రయోజనాల సూర్చి కూడా చర్చించాలని కోరారు.

పాకిస్థాన్ ప్రధాని ఐక్యరాజ్య సమితిని ప్రపంచ సంస్థగా అన్నిరాజ్యాలకు ప్రాతినిధ్యం ఉండేదిగా చేయాలని ఇక్కడ దేశాలకు ఇంకా సమితిలో ప్రాధాన్యం లేదని అన్నారు.

—

ఈ వేసవి కాలంలో ప్రతిరోజు ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసులో నూతన మేయర్ షహాబుద్దీన్ అహమద్‌ఖాన్ ప్రజల ఇబ్బందుల వినగలడు.

కాశ్మీర్ కలకత్తాలకు విహారయాత్ర

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఏర్పాట్లు

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

దాదాపు 4 వందలమంది విద్యార్థులు కొందరు ఉపాధ్యాయులతో కలకత్తాకు విహారయాత్రకై వెళ్ళగలరు. వీరు హయిద్రాబాద్‌కు తిరిగి మే 14 వ తేదీన తిరిగి వస్తారు.

కాశ్మీర్‌కు కూడా ఒక ప్రత్యేక రైలు ఏర్పాటు చేయబడుతున్నది.

వెళ్ళ దలిచినవారు కార్యదర్శి ఎక్స్‌కర్షన్ కమిటీ హయిద్రాబాద్ టీచర్స్‌యూనియన్-ఫామిలీ క్వార్టర్స్ రంగమహల్ రోడ్‌కు గాని, లేక కార్యదర్శి ఎక్స్‌కర్షన్ కమిటీ మహబూబ్ కాలేజీకిగాని వ్రాసి కనుక్కోవచ్చును.

(ఎ.ఎన్.ఎస్.)

తూర్పు బెంగాల్‌లోని భారతీయ లంకలు

మన దేశంలోని పాకిస్థాన్ లంకలతో మార్చుకొనుటకు సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

తూర్పుబెంగాల్‌లోని కూచ్‌బిహార్ లంకలను పాకిస్థానుకు బదిలీచేసి వాటికి బదులుగా భారత భూభాగంలోని తూర్పుబెంగాల్ లంకలను తీసుకొనుటకు రెండు దేశాల నరిహద్దు వివాదాలను చర్చించుటకు త్వరలోనే ఇండో-పాకిస్థాన్ సభ జరుగగలదని నేడు లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ తెలిపారు.

కృష్ణమాచార్యశాస్త్రికి సాదత్ అలీఖాన్ సమాధానమిస్తూ యీ లంకల మార్పిడికి ఉభయదేశాల ప్రభుత్వాలు సూత్ర ప్రాయంగా అంగీకరించినవని కాని వివరాలనూర్చి ఇంకా ఒకఅంగీకారం కుదరలేదని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో 130 భారతీయ లంకలున్నవి. వీటి మొత్తం వైశాల్యం 20957 ఎకరాలు, జనాభా 12600. ఇక భారత భూభాగంలో 93 పాకిస్థాన్ లంకలున్నవి. వీటి వైశాల్యము 12152 ఎకరాలు, జనాభా 11 వేలు.

సింధ టిక్ అండ్ ప్లాంట్ టైప్రాజెక్టు రిపోర్టుల సిద్ధంచేయుటకు మూడుఅంతర్జాతీయ సంస్థలకుకోరడం జరిగిందని ఆర్థికమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సమాధానమిచ్చారు.

యు. పి. ఐ.

డాక్టర్ ఎమ్.ఎస్. మెహతా

హైద్రాబాద్, ఏప్రిల్ 19

స్విట్జర్‌లాండ్‌కు భారతరాయబారిగా నియమింపబడిన డాక్టర్ ఎమ్ ఎస్. మెహతా నేడు మద్రాస్ నుండి ఇక్కడికి వచ్చారు. సాలార్‌జంగ్ మ్యూజియం ప్రాగ్‌టూల్స్ ఫ్యాక్టరీని వీరు దూచారు. ఎల్లోరా అజంతా గుహల చూచుటకై ఔరంగాబాద్ వెళ్ళారు. (యు.పి.ఐ)

మాజీరాజుఫరూక్‌కు ఉద్యోగం

ఇస్తాంబుల్, ఏప్రిల్ 19

ఈజిప్టు మాజీరాజు ఫరూక్ ఒక టర్కు ప్రజలు పథకంలోని ధనికులలోఒకరు. నేడు వీరికి వంట సాధనగ్రిల్సు మెన్‌గా ఉద్యోగం ఇవ్వజూపబడింది.

వీరు ప్రస్తుతం ఆర్థిక క్లేశములలో ఉన్నారని గ్రహించి అల్లుడుమనియం వంట పాత్రల తయారుచేసే కొలంబియా కంపెనీ ఒకటి; ఈ కంపెనీ డైరెక్టర్లలో ఒకరుగా నెలకు 5 వేల డాలర్ల వేతనంపై సేల్సుమెన్ ఉద్యోగాన్ని ఇవ్వుటకు నిర్ణయించింది.

ఫరూక్ ఈ ఉద్యోగాన్ని అంగీకరించేదీ లేనిదీ ఇంకా తెలియదు.

(యు-పి-ఐ)

ఆలిండియా రేడియోన్యూస్ సర్వీసెస్ డైరెక్టర్

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

ఇన్పిలీవరకు ఫ్రీప్రెస్ జర్నల్ ఎడిటర్‌గా పనిచేసిన శివరామ్ అలిండియా రేడియో న్యూస్‌సర్వీసెస్ డైరెక్టర్‌గా ఉద్యోగాన్ని స్వీకరించాడు.

యు. పి. ఐ.

గోసంరక్షణ దినం

ఈ నెల 24 న జరుపుటకు జననంఘ నిర్ణయం

బెల్గాం, ఏప్రిల్ 19

ఆదివారంరాత్రి ఇక్కడ ముగిసిన జననంఘ దక్షిణ మండలసభ ఏప్రిల్ 24 వ తేదీన గోరక్షణ దినాన్ని జరుపుటకు నిర్ణయించినది.

ఈ సభలో ఆమోదింపబడిన ఒక తీర్మానం ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యపట్ల అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తున్నది. జననంఘం గోరక్షణ పై ప్రజాభిప్రాయాన్ని కేంద్రీకరించుటకు పూనుకొనగలదని తెలుపబడినది. గోవాధనిముక్త పోరాటంలో వీరోచితంగా పాల్గొన్న సుభాషోషి తదితర స్త్రీల ఇంకొక తీర్మానంద్వారా ఈ సభ అభినందిస్తున్నది. (యు. పి. ఐ.)

—

బైబిళ్ళకేపైగంబరు చోర్ అను ప్రచురణ నిషేధం

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

బైబిళ్ళకేపైగంబరు చోర్ అను పత్రికలను దాని అన్ని ప్రతులు లను హయిద్రాబాద్ ప్రభుత్వము నిషేధించినది. దీనిని శ్రీహరిచరణ్ ఆర్యవారు. ఇందు వలు అభ్యంతర కర విషయాలున్నాయి.

[యు. పి. ఐ]

పాక్ రాజ్యాంగ రచన

పూర్వ పరిషత్తునే పునర్నిర్మించాలని తూర్పుబెంగాల్ ప్రతిఘటన

ఢక్కా, ఏప్రిల్ 19

పాకిస్థాన్ భవిష్యత్ రాజ్యాంగాన్ని తయారుచేయుటకు ఏర్పరచబోయే సమావేశంవల్ల తూర్పు బెంగాల్ ఎక్కువవ్యతిరేక భావాన్ని కలిగిఉన్నది.

మాజీ ముఖ్యమంత్రి ఎ. కె. ఫజలుల్‌హక్ కరాచీనుండి తిరిగివచ్చారు. తూర్పుబెంగాల్ శాసన సభా సభ్యులతోనూ ప్రముఖపార్టీ నాయకులతో సంప్రదింపులజరిపారు. ఈ సంప్రదింపులలో వీరు రాజ్యాంగరచనా సమావేశానికి తీవ్ర వైముఖ్యాన్ని ప్రకటించారని రద్దుచేయబడిన రాజ్యాంగ నిర్మాణపరిషత్తు నేపునర్ నిర్మించాలని కోరుతున్నారని తెలుస్తున్నది.

ఫజలుల్‌హక్ జరిపిన ఈచర్చలలో అవామిలీగ్ ఎం.ఎల్.ఎ.లు పాల్గొనలేదు. ఇది యునైటెడ్ ఫ్రంట్ పార్టీలో ఒకభాగం ఇది ఫజలుల్‌హక్ నాయకత్వాన్ని గుర్తించుటలేదు.

ఈ సంప్రదింపుల తర్వాత పాక్ గవర్నర్ జనరల్‌కు ఫజలుల్‌హక్ ఈ నివేదన పెట్టిగ్రామ్‌కు పంపారు.

అసెంబ్లీ సభ్యులు మరియు ప్రధాన రాజకీయ పక్షాల నాయకులతో సంప్రదించాక కాని వీరు రాజ్యాంగ రచనాసమావేశానికి వ్యతిరేకతను తెలుపుతున్నారు. 1947 వ సంవత్సరపు స్వాతంత్ర్యదట్టం అనుసరించి నిబంధనల అనుసరించి పూర్వరాజ్యాంగ పరిషత్తునే పునర్నిర్మాణం చేయవలసినదిగా కోరుతున్నారు.

మిస్టర్‌హక్ ఈ రాజ్యాంగ సమావేశాన్ని సూర్చి ప్రజాభిప్రాయాన్ని కూడా తెలుసుకొన ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక బహిరంగసభను రేపు ఏర్పాటుచేస్తున్నారు.

(యు. పి. ఐ.)

—

అగ్ని ప్రమాదం

అహమదాబాద్, ఏప్రిల్ 19

థాట్రోలోని ఒక గిన్నింగ్ ఫ్యాక్టరీకి నిప్పంటుకొన్నందువల్ల దాదాపు లక్షన్నర రూపాయల నష్టం సంభవించినది. (యు. పి ఐ)

విమానం వ్రేలుడు కుట్రఫలితమే

వైమానికుల ప్రకటన ఈ సత్యాన్నే వెల్లడిస్తున్నదని పాలిటా బ్యూరో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

భారత కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో ఒకప్రకటనలో బర్మా దేశమునుండి బయలుదేరిన కాశ్మీర్ ప్రిన్సెస్ వైమానిక నిల్వందికి చెందిన ముగ్గురు చేసిన ప్రకటన విమానంలోపేలుడు అంతరంగిక కుయిన కారణాల వల్ల కాక బాహ్యమైన కారణాలవల్లనే జరిగి వైమానికులు ప్రకటించినట్లు తెలుపుచున్నదని ఈ విమానాన్ని పడగొట్టుటకు కుట్రజరిగినదని చెప్పుటకు వీరి ప్రకటన కన్నా ఇంకొక ఆధారమేమీ అవసరం లేకనే తెలుపుతున్నది.

ఆసియా దేశాలు మరియుపశ్చిమ రాష్ట్రాలలో పెనుసంచలనకు విచ్ఛిన్నం చేయుటకై ఈ కుట్ర జరిగినదని పాలిట్ బ్యూరో ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ ఇంకా ఇలా తెలుపుతున్నది.

"ప్రేసిడెంటు లగేజి చేంబర్‌లో జరిగినదనగా అక్కడ ఏదైనపెట్టి ఉండబడవచ్చును. హాంకాంగ్ విమానాశ్రయములో చైనీస్ బయిల్ నామీస్ అధికారులు మరియు పోలీస్ పత్రికా విలేఖరుల సమాచారం ఈ విమానంలో ఎక్కించబడినది. ఈ ఎక్కించడములో అమెరికన్ లేక కామెంటాంగ్ కుట్రదారులు లేక సి. ఐ. ఏ. లు పనులు నా చేతి ఉండవచ్చును."

చైనీస్ ప్రభుత్వం ఈ సంఘటన సూర్చి హెచ్చరించిన హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్ అధికారులు తగుదర్యాప్తు తీసుకొనలేక పోయినారు. వ్రణుతము నిరోధింపబడలేదు.

సామ్రాజ్య వాదుల కుతంత్రాలు కార్యాచరణంగా ఫలించినప్పటికీ వీటి వల్ల ఆసియా రాజ్యాలు మరియు ప్రజలలో ఐక్యత విచ్ఛిన్నం కానేరదు. ఆసియా ఆఫ్రికా ఖండాల ప్రజలు ఇలాంటి శాంతి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాల ఇలవరచుకొనగలరు.

యు-పి-ఐ

తూర్పు బెంగాల్‌లోని భారతీయ లంకలు

మన దేశంలోని పాకిస్థాన్ లంకలతో మార్చుకొనుటకు సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

తూర్పుబెంగాల్‌లోని కూచ్‌బిహార్ లంకలను పాకిస్థానుకు బదిలీచేసి వాటికి బదులుగా భారత భూభాగంలోని తూర్పుబెంగాల్ లంకలను తీసుకొనుటకు రెండు దేశాల నరిహద్దు వివాదాలను చర్చించుటకు త్వరలోనే ఇండో-పాకిస్థాన్ సభ జరుగగలదని నేడు లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ తెలిపారు.

కృష్ణమాచార్యశాస్త్రికి సాదత్ అలీఖాన్ సమాధానమిస్తూ యీ లంకల మార్పిడికి ఉభయదేశాల ప్రభుత్వాలు సూత్ర ప్రాయంగా అంగీకరించినవని కాని వివరాలనూర్చి ఇంకా ఒకఅంగీకారం కుదరలేదని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో 130 భారతీయ లంకలున్నవి. వీటి మొత్తం వైశాల్యం 20957 ఎకరాలు, జనాభా 12600. ఇక భారత భూభాగంలో 93 పాకిస్థాన్ లంకలున్నవి. వీటి వైశాల్యము 12152 ఎకరాలు, జనాభా 11 వేలు.

సింధ టిక్ అండ్ ప్లాంట్ టైప్రాజెక్టు రిపోర్టుల సిద్ధంచేయుటకు మూడుఅంతర్జాతీయ సంస్థలకుకోరడం జరిగిందని ఆర్థికమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సమాధానమిచ్చారు.

యు. పి. ఐ.

పాకిస్థాన్‌లో ఎన్నికలు

ఇంకొక ఏడాది పట్టగలవని న్యాయమంత్రి సుహర్వర్దీ

కరాచి, ఏప్రిల్ 19

పాకిస్థాన్ వ్యవసాయ మంత్రి హెచ్. ఎస్. సుహర్వర్దీ పాకిస్థాన్‌లో జనరల్ ఎన్నికలు జరుపుటకు ఇంకా ఒక సంవత్సరం పట్టగలదని అన్నారు.

సుహర్వర్దీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతము రద్దుచేయబడిన రాజ్యాంగ రచనా సమావేశానికి వ్యతిరేకతను తెలుపుతున్నారు. 1947 వ సంవత్సరపు స్వాతంత్ర్యదట్టం అనుసరించి నిబంధనల అనుసరించి పూర్వరాజ్యాంగ పరిషత్తునే పునర్నిర్మాణం చేయవలసినదిగా కోరుతున్నారు.

మిస్టర్‌హక్ ఈ రాజ్యాంగ సమావేశాన్ని సూర్చి ప్రజాభిప్రాయాన్ని కూడా తెలుసుకొన ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక బహిరంగసభను రేపు ఏర్పాటుచేస్తున్నారు.

(యు. పి. ఐ.)

—

అగ్ని ప్రమాదం

అహమదాబాద్, ఏప్రిల్ 19

థాట్రోలోని ఒక గిన్నింగ్ ఫ్యాక్టరీకి నిప్పంటుకొన్నందువల్ల దాదాపు లక్షన్నర రూపాయల నష్టం సంభవించినది. (యు. పి ఐ)

కాశ్మీర్ ప్రిన్సెస్ ప్రమాదంలో మరణించిన మరొకరి శవం

బొంబాయి, ఏప్రిల్ 19

ఎయిర్ ఇండియా ఇంటర్ కాంటినల్ విమానం కాశ్మీర్ ప్రిన్సెస్ ప్రమాదంలో మరణించినవారిలో అరొకరి శవం నేడు గుర్తింపబడినది. ఇతను ఫ్లైట్ సర్జన్ సి. వి. జి పోలా.

యు.పి-ఐ

దలైలామా

పంచన్‌లామాలు

ఆఫ్రికా ఆసియా మహాసభ విజయానికి సందేశం

బ్యాంకాక్, ఏప్రిల్ 19

టిబెట్‌యొక్క దలైలామా పంచన్‌లామాలు బాండుంగులో జరుగనున్న ఆసియా ఆఫ్రికా రాజ్యాల సభ విజయవంతము కావాలని కోరుతూ ఒక సందేశాన్ని పంపారని సమాచారం అందినట్లు వార్తా సంస్థ ప్రకటిస్తున్నది.

కేంద్ర సమాచార బ్యూరో

కాస్టింగు మంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ బొంబాయికి వెళ్ళిపోయినారు.

పాకిస్థాన్‌లో ఎన్నికలు

ఇంకొక ఏడాది పట్టగలవని న్యాయమంత్రి సుహర్వర్దీ

కరాచి, ఏప్రిల్ 19

పాకిస్థాన్ వ్యవసాయ మంత్రి హెచ్. ఎస్. సుహర్వర్దీ పాకిస్థాన్‌లో జనరల్ ఎన్నికలు జరుపుటకు ఇంకా ఒక సంవత్సరం పట్టగలదని అన్నారు.

సుహర్వర్దీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుతము రద్దుచేయబడిన రాజ్యాంగ రచనా సమావేశానికి వ్యతిరేకతను తెలుపుతున్నారు. 1947 వ సంవత్సరపు స్వాతంత్ర్యదట్టం అనుసరించి నిబంధనల అనుసరించి పూర్వరాజ్యాంగ పరిషత్తునే పునర్నిర్మాణం చేయవలసినదిగా కోరుతున్నారు.

మిస్టర్‌హక్ ఈ రాజ్యాంగ సమావేశాన్ని సూర్చి ప్రజాభిప్రాయాన్ని కూడా తెలుసుకొన ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంలో ఒక బహిరంగసభను రేపు ఏర్పాటుచేస్తున్నారు.

(యు. పి. ఐ.)

—

అగ్ని ప్రమాదం

అహమదాబాద్, ఏప్రిల్ 19

థాట్రోలోని ఒక గిన్నింగ్ ఫ్యాక్టరీకి నిప్పంటుకొన్నందువల్ల దాదాపు లక్షన్నర రూపాయల నష్టం సంభవించినది. (యు. పి ఐ)

గోవాలోని పోర్చుగీస్ సైన్యంలో అసంతృప్తి

సైనికులు భారత దేశానికి తప్పించుకొని వస్తున్నవైనం

బెల్గాం, ఏప్రిల్ 19

గోవాలోని పోర్చుగీస్ సైన్యంలోని యూరోపియన్ సోల్జర్లలోనూ అసంతృప్తి ప్రబలుతున్నది. గోవాలోని పోర్చుగీస్ సైన్యానికి చెందిన మరియో అంటోని తిసిల్వా భారత పోలీసులకు ఈ విషయాన్ని తెలిపాడు. ఇతను గోవాను వదిలి పారిపోయి వచ్చి భారతపోలీసులకు తనను తాను అప్పగించుకొన్నాడు.!

ఈ పోర్చుగీస్ సైనికుని వయస్సు 22 సంవత్సరాలు తన ఇష్టానికి వ్యతిరేకంగా గోవాను తీసుకొని రాబడిన టులు ఇతను తెలుపుతూ గోవాలో పోర్చుగీస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి వ్యతిరేకతను తెలిపాడు. ఇతను భారతదేశంలోకి స్థిరపడిపోదలుస్తున్నాడు. ఇంక పోర్చుగీస్ సైన్యంలోని మరుగు విడిచి భారత దేశంలో శరణు దొరుకుతున్నారని ఇతను తెలిపాడు.

నేమాడుండేర్ అను గోవాపోలీస్ కానిస్టేబుల్ గోవాలోని విచ్ఛిన్నం కొని బాండాకు వచ్చినాడు. ఈ సమాచారాన్ని ఆదివారం గోవాంతక దళం అందిస్తున్నది. (యు.పి.ఐ)

సిలోన్ ప్రతినిధి వర్గం

రెండువారాల పర్యటనకై భారతదేశానికి రాక

బొంబాయి, ఏప్రిల్ 19

భారత దేశములో రెండు వారాల పర్యటనకై తొమ్మండుగురు ప్రతినిధులతో కూడుకొన్న సిలోన్ ప్రతినిధి వర్గ మొకటి భారతదేశానికి వచ్చినది. ఈ ప్రతినిధివర్గంలో ముగ్గురు మంత్రులు ఆరుగురు సీనియర్ ఉద్యోగులున్నారు.

ఈ సిలోన్ ప్రతినిధివర్గం భారత దేశములోని వివిధ అభివృద్ధి పాగిజ స్థల దర్శిస్తుంది. ఇట్టి ప్రణాళికే ఆ దేశములో చేపట్టబడిన ఏ విభాగమో నిర్వహింపవలెనో వీక్షిస్తుంది. విషయ గ్రహణము ఈ ప్రతినిధివర్గము చేయగలదు.

[యు. పి. ఐ]

సముద్ర కస్టమ్సు బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

సముద్ర మార్గాలమీంది అక్రమ రవాణాల నిషేధానికి కట్టుకిట్టాల అధికం చేయుటకు ప్రతిపాదింపబడిన ఎ. సి. సుబాయోక్క సముద్ర కస్టమ్సు బిల్లును లోకసభ నేడు ఆమోదించినది.

సుబాయోక్క ఈ బిల్లు అక్రమంగా తేబడినదని అనుమానింపబడిన వస్తువులు సరియైనవో కావో నిరూపించే బాధ్యత ఆసామిదు ఎవరికి చెందినదో వారిపై ఉండగలదని స్పష్టము చేస్తున్నది.

[యు. పి. ఐ.]

మార్చినెలలో రాష్ట్రంలో ఉద్యోగపరిస్థితి

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

ఫిబ్రవరి నెలలోకన్న మార్చినెలలో హయిద్రాబాదు రాష్ట్రంలో ఉద్యోగ పరిస్థితి మెరుగుగా ఉన్నట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఫిబ్రవరినెలలో ఉద్యోగాలకు 3451 మంది ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిల్లో పేర్లు నమోదుచేసుకోగా 568 మందికి ఉద్యోగాలు లభించాయి. మార్చిలో 4319 మంది నమోదైతే 747 మందికి ఉద్యోగాలు చూపబడ్డాయి.

సికింద్రాబాదు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ

సికింద్రాబాద్, ఏప్రిల్ 19

మొన్న జరిగిన సికింద్రాబాదు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సమావేశములో శ్రీ బి. వి. గురుమూర్తి పార్టీ నాయకుడుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఇతరులు:

డిప్యూటీ నాయకుడు వై. ఎస్. తిమ్మరాజు, ప్రధాన కార్యదర్శి జి. పాండయ్య, డిప్యూటీ కార్యదర్శి యు. నారాయణ, కోశాధికారి ఆర్. వి. వీరయ్య, చీఫ్ విప్ ఎ. సర్దార్ సింగ్, డిప్యూటీ చీఫ్ విప్ ఎం. రామచంద్రయ్య, సభ్యులు ఎ. సి. సుత్తన్న, ముదలియార్, ఎస్. ఆర్. వెంకటేశం, ఎం. పి. వి. జనార్దన్, వి. జగన్నాథం, జి. జగన్నాథం, ఎ. విశ్వనాథం, అన్వర్ మైకేల్, సుశీలాదేవి.

మురికివేటల నిర్మూలన స్కీములు

నల్సీడీ విషయం ఆలోచనలో ఉన్నదని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

పేద్దపెద్ద నగరాల్లో మురికివేటల నిర్మూలనానికి రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసిన స్కీములపై కేంద్రమంత్రి ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వాలు మురికివేటల నిర్మూలనకు కొత్త ఏర్పాట్లకు అయ్యే ఖర్చులో సగానికి సగం నల్సీడీగా కేంద్రమంత్రి కోరుతున్నాయని వేరు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర వర్క్సు గృహనిర్మాణ శాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యీస్కీములన్నీ అవ్యవస్థితమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని అయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలపట్ల కేంద్రానికి సానుభూతి ఉందని కాపాలు కోరుతున్న నల్సీడీ విషయం ప్లానింగ్ కమిషనుతోను ఆర్థిక మంత్రిత్వశాఖతోను సంప్రదిస్తున్నామనీ కొంత నల్సీడీ అయినా అంగీకరించడ వచ్చునని సర్దార్ స్వర్ణసింగ్ పేర్కొన్నారు.

హయిద్రాబాద్, మైసూరు, మధ్య ప్రదేశ్, విశాలాంధ్ర ప్రభుత్వాలు, కలకత్తా కార్పొరేషన్ మురికివేటల నిర్మూలనకై కేంద్రాలకు స్కీములుపంపాయి.

(యు. పి. ఐ)

కులతత్వాలు

సులభంగా నిర్మూలింపబడేవి

కావని జగ్‌జీవన్ రామ్

బరోడా, ఏప్రిల్ 19

కేంద్ర కమ్యూనికేషన్లు మంత్రి జగజీవన్ రామ్ కులభేదాలు బలపరచే శాసనాలద్వారా కాని నిర్మూలింపబడేవి కావని ఇక్కడ అభిప్రాయపడినారు. గుజరాత్ కెళుకబడిన తరగతుల విద్యార్థుల మహాసభను ప్రారంభిస్తూ వీరు సంఘ క్షేమకర్తలకోసం అనవసరమైన ఆంక్షలవల్ల కార్మిక వర్గం అణచబడుతున్నదని అన్నారు.

ఇంకా జగజీవన్ రామ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు వెనుకబడిన తరగతుల పరిస్థితులు కాపాడేయటకు కేంద్ర శాసనాలకు ఉత్తర్వులకు సరిగా అమలు పరచడంలేదని తెలిపారు.

(యు. పి. ఐ.)

ఈజిప్టు చైనా వాణిజ్య సంప్రతింపులు

బాండుంగ్ సమావేశ సందర్భములో

కైరో, ఏప్రిల్ 19

ప్రస్తుతం ఇండోనీషియాలోని బాండుంగ్‌లో జరుగుచున్న ఆసియా ఆఫ్రికా మహాసభ సందర్భములో కమ్యూనిస్టు చైనా ఈజిప్టు దేశాలు వాణిజ్య సంప్రదింపుల జరుపగలవని తెలియుచున్నది.

ఈజిప్టు వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి మహమద్ అబ్దుల్ నాసర్ ఇతర ఈజిప్టు ఆర్థిక నిపుణులు ఈ సంప్రదింపులలో తమ ప్రభుత్వ పక్షాన పాల్గొంటారు.

[యు. పి. ఐ]

హైద్రాబాదులో భూ సప్తాహము

హయిద్రాబాదు: ఏప్రిల్ 19

ఏప్రిల్ 16వతేదీ శనివారం అంబానగరము నుంచి భూదాన సమితి కాలినడక జరిపిన శ్రీగాంధిక్షేత్రమూర్తి నేతృత్వములో బయలుదేరెను. తదనంతరములో శ్రీ శ్రీధర్ నాయకు శ్రీ సి. వి. చారి, శ్రీ రిద్దివందు చౌదరి మొదలగువారుండిరి. ప్రజలు చాలా ఉత్సాహముగా పాల్గొని భూదాన సాహిత్యమును కొనిరి. అదేరోజు సాయంత్రము మహావీర్ దల్ చారుకమాన్‌లోని సభజరిగెను. సభలో భూదాన పరిణతి సంపత్తి దానయజ్ఞము మహత్తు గురించి శ్రీగాంధిక్షేత్రమూర్తి, శ్రీ సి. వి. చారి, శ్రీ రిద్దివందు చౌధరి గారలు వివరించిరి.

17వతేదీ ఉదయము 8 గంటలకు మహావీర్ దల్ చార్‌కమాన్ నుంచి యాత్రారంభము బయలుదేరెను. ఇదేరోజు సాయంత్రం మార్వాడీ విద్యార్థి గృహములో ప్రార్థన సభజరిగెను. ఈ సభలో అంతరంగిక కార్యదర్శి యగు శ్రీ రామోదరు దాసు మాంధడ మరియు రాంకృష్ణమూర్తి గార్లు ఉపన్యసించిరి.

18వతేదీ ఉదయం శ్రీ రాంకృష్ణమూర్తి నేతృత్వములో కాలినడకతో యాత్రారంభించి విద్యార్థి గృహము నుంచి బయలుదేరెను. తదనంతరములో శ్రీ శ్రీధర్ నాయక్ శ్రీ సి. వి. చారి, శ్రీ కె. ప్రేమ్ రాజ్ మొదలగువారు పాల్గొనిరి. తమ సామియాబస్తీ కాంగ్రెసువారు యాత్రా దళమునకు పూల దండలతో స్వాగతమిచ్చిరి. మధ్యలో కాచిగూడ చౌరస్తా వద్ద శ్రీ స్వామి రామానంద తీర్థగారు యాత్రదళములో పాల్గొనిరి. తమ కాలినడక యాత్రదళము లింగంపల్లి, సుల్తాను బజారుమండి హన్మకొండలకు 1-గంటలకు చేరెను.

తమవిధముగా కాలినడక యాత్ర సుల్తాన్ బజారునుంచి తేది 13-4-55న ఆరంభమై 18-4-55న చారిత్రాత్మక మైన హన్మకొండలో సమాప్తమాయెను.

ఇండియా జనపనార సామగ్రి

కెనడాకు ఎగుమతుల పెరుగుదల

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

భారతదేశం ఇప్పటికిగూడా కెనడాకు అధికంగా జనపనార సామాగ్రిని ఎగుమతి చేసేదేశంగా రాణిస్తున్నది.

గడచిన కొన్ని సంవత్సరాలనుంచి భారతదేశం కెనడాకు జనపనార సామాగ్రిని అధికంగా ఎగుమతిచేస్తున్నది. ఇటీవలగా ఈ ఎగుమతి పెరిగినదూడా. 1952 లో 691713 గజాల జనపనార గుడ్డను సంపాదించుగా 1953 లో 1061184777 గజాలకు పెరిగినది.

వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు అందిన సమాచారము ననుసరించి కెనడా భారత ప్రభుత్వమును ఈ తరచు ఎక్కువగా జనపనార సామాగ్రిని కోరినదని చెప్పబడుచున్నది.

(యు. పి. ఐ.)

కొలంబో ప్లాన్ కన్సల్టేటివ్ కమిటి

బొంబాయి, ఏప్రిల్ 19

అర్థికమంత్రి సి. డి. దేశ్‌ముఖ్ నిన్న లోకసభలో కొలంబో ప్లాన్ కన్సల్టేటివ్ కమిటి సమావేశం ఈ సంవత్సరం సింగపూర్‌లో అక్టోబర్ నెలలో జరుగగలదని తెలిపారు.

పాక్ గవర్నర్ జనరల్ పిటీషన్

ఈ నెల 25 న ఫెడరల్ కోర్టు విచారణ

లాహోర్ ఏప్రిల్ 19

మార్చి 16 వ తేదీన పాకిస్థాన్ గవర్నర్ జనరల్ చేసిన ప్రకటన ఆతర్వాత చేసిన కొందరుత్తర్వుల ఖాతాలెంజి చేస్తూ ఏకోర్టులలో దరఖాస్తులు విచారణలో ఉన్నప్పటికీ అట్టి విచారణను ఆపుచేయ వలసిందిగా ఫెడరల్ కోర్టు శాశ్వతాత్మక ఉత్తర్వును చేసినది.

గవర్నర్ జనరల్ తన అధికారాలకు సవ్యంచేయవలసినదిగా కోరుతూ ఫెడరల్ కోర్టుకు చేసుకొన్న విజ్ఞప్తిపై ఫెడరల్ కోర్టు ఫుల్ బెంచి ఈ ఉత్తర్వును చేసినది.

గవర్నర్ జనరల్ పిటీషన్ ఈ నెల 25 వ తేదీన విచారణకు వస్తుంది.

(యు. పి. ఐ.)

పి. అండ్. టి. డిమాండ్సు డే

హైద్రాబాద్, ఏప్రిల్ 19

పోస్టు అండ్ టెలిగ్రాఫ్ ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ ఆదేశాన్ని అనుసరించి ఏప్రిల్ 20 వ తేదీన తమ శాఖలకు చెందిన దాదాపు 214 వేల మంది ఉద్యోగులు డిమాండ్సుదినం జరుపగలరు.

తమ ఉద్యోగుల వాంఛితాలు నేరవేరుటకు పునర్నిర్మాణానికై పే కమిషన్‌ను ఏర్పాటుచేయుట, సంపూర్ణ గ్రేడ్ యూనియన్ హక్కుల పరిపూర్ణ సెంట్రల్, స్టేట్ సర్వీసులకు రద్దు తొలగించుట, ఆల్ ఇండియా పే కమిటీ ఏర్పాటు, పెన్షన్ రేటు హెచ్చింపు, సర్కిల్ మరియు సెంట్రల్ లెవల్‌లో అప్పీలేట్ అథారిటీలకు ఏర్పాటు మొదలగునవి.

((ఎ. ఎన్. ఎన్.)

ఇండోనీషియా విచారణ కమిటి

బొంబాయి కి రాక

బొంబాయి, ఏప్రిల్ 19

కాశ్మీర్ ప్రిన్సెస్ విమాన ప్రమాదాన్ని గూర్చి ఇండోనీషియా ప్రభుత్వం ఏర్పరచిన విచారణ కమిటీ నేడు శాంతాక్రజ్‌లోని ఎయిర్ ఇండియా అపరేషనల్ హెడ్‌క్వార్టర్సును దర్శించినది.

ఈ విచారణ కమిటీ అపరేషన్ మరియు ఇంజనీరింగ్ మేనేజర్ క్యాప్టెన్ ఎ. సి. గజార్‌ను ఇతర అధికారులను కలసినది. మధ్యాహ్నం ఈ కమిటీ సభ్యులు ఈప్రమాదంలో మరణించిన ఇద్దరు పైలట్లకు నివాళులర్పించినది. రేపు ఈ కమిటీ కలకత్తాకు వెళ్ళి మూడవ పైలట్ ఇంజనీర్‌ను కలువగలదు. కలకత్తా నుండి సింగపూర్‌కు వెళ్ళిన తర్వాత బ్రిటిష్ యుద్ధనౌక డాంటియర్ కమాండర్‌ను కలువనుంది. ఈ నౌక కూలిపోయిన విమానంలోని వారికొరకై ప్రయత్నించినది.

యు. పి. ఐ.

భిక్షుకులకు భిక్షుకుని భిక్ష

హైద్రాబాద్, ఏప్రిల్ 19

తోటి భిక్షుకులకు సాయపడిన ఒక భిక్షుకుని ఔదార్యాన్ని నేడు ఇక్కడి బ్రాంతంలోని ప్రజలు కనుగొనగలిగారు.

రోడ్డుమీద పాడుకుంటూ వెళ్ళుతున్న ఇద్దరు అంధ భిక్షుకులను చూసి ఎదుటివాళ్ళి మరో భిక్షగాడు తన దగ్గరుండి కొన్ని పైసలు తీసి వారి చేతికిచ్చి కొంత ఆప్యాయతతో వెళ్లిపోయాడు. (పి. టి.)

హయిద్రాబాద్ స్టేట్ న్యాయవాద సంఘం

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

నిన్న హైదరాబాదు సర్వసభ్య సమావేశం జరిగి ఈ దిగువవారు మేనేజింగ్ కమిటీకి ఎన్నుకొనబడినారు.

లక్ష్మణ్ రావు గారు అధ్యక్షులు, వినాయక రావు వైద్య ఉపాధ్యక్షులు, మాధవరెడ్డి కార్యదర్శి, శ్రీమతి అమీనా సహాయ్ డిప్యూటీ కార్యదర్శి. వసంత రావు ముఖర్జీ కోశాధికారి, రాజేందర్ రావు జాయింట్ సెక్రటరీ. వీరు కాగా పన్నెండుమంది సభ్యులు ఎన్నుకొనబడినారు. ఎ. ఎన్. ఎస్

1954 సంవత్సరపు ఆడిట్ రిపోర్టు

పార్లమెంటులో సమర్పణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 19

నిన్న జరిగిన పార్లమెంటుకు సమర్పించబడిన 1954వ సంవత్సరపు ఆడిట్ రిపోర్టు వర్క్సు హోల్డింగ్ కమిటీ సభ్యులు నివేదన నిర్ణయాన్ని కలిసి సమర్పించుకొనడంవల్ల ప్రభుత్వము ఎలా రుతీండ్రల నష్టానికి పాల్పడవలసి వచ్చి 7 వో తెలుపుచున్నది.

1951 మార్చిలో ఢిల్లీ పట్టణపు వివిధ కాలనీలలో స్థానిక భట్టకుటుంబాలకై కొందంతస్తుల ఓపేగల ఇండ్లనిర్మాణానికి ఈ మంత్రాంకం ఒక స్కీముకు రూపు చేసి టెండర్లను ఆహ్వానించినది. ఒకొక్క ఇంటికి పైరు. 2265 వ్యయపరచబడవలెనని అంచనా వేయబడినది. కాని వచ్చిన టెండర్లన్నీ సాంకేతిక కారణాలవల్ల నిరాకరింపబడటం తిరిగి టెండర్ల ఆహ్వానించడం అంచనాల మార్పుచేయడం మొదలగు కారణాలవల్ల రు. 7 లక్షలు నష్టంసంభవించినది.

పెన్సిలిన్ ఆటో మొబైల్ పరిశ్రమలు

రాజ్య సభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19

పెన్సిలిన్ ఉత్పత్తికై 32 రకముల సూడి నరుకులు కావాలని వీటిలో పన్నెండు నరుకులు విదేశాలనుండి దిగుమతి చేసుకొన బడుతున్నవని, ఈ దిగుమతి చేసుకొనేవాటిపై సాలీనా రు. 27 లక్షల వరకు వ్యయం కాగలదని పేరు రాజ్యసభలో ఉత్పత్తిమంత్రి టి. సి. రెడ్డి తెలిపారు. విదేశాలనుండి దిగుమతి చేసుకొనే ఈ పన్నెండువస్తువులలో కొందింటికి బదులుగా స్వదేశంలోనివాటినే ఉపయోగింపవచ్చునని అన్నారు వీరు.

వాణిజ్య పరిశ్రమల డిప్యూటీ మంత్రి దేశపు మోటార్ కార్ల పరిశ్రమను గూర్చి వివరిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మన దేశంలోనే మోటార్లకు అవసరమయ్యే తొంబది శాతపు వస్తువులఉత్పత్తి అయగలదని తెలిపారు.

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బాబుచ్చయ్యగారి కొటేషన్ కమీషన్ ఏజన్సీ

(కర్టాలు రేట్లు)

హైద్రాబాద్ 18-4-1955

130 కేజీల బస్తా ఒక్కంటికి

సజ్జ	130-0-0 172-0-0
పెసర్లు	23-8-0 24-8-0
శెనగ్గుడ్డు పిప్పు	31-0-0 34-0-0
నువ్వులు	32-0-0 34-0-0
పొంగాల్లు కొత్తవి	39-8-0 42-0-0
పొంగాల్లు	48-0-0 52-0-0
మూతలు	19-0-0 22-0-0
గొట్టె పిప్పు	25-0-0 27-0-0
కందులు పెద్దవి	22-11-0 25-0-0
కందులుచిన్నవి	21-0-0 21-11-0
మినుములు	34-0-0 35-8-0
లంకలు	18-0-0
పెసలు	19-12-0 20-6-0
ఉలవలు	14-4-0 14 8-0
బెల్లం	22-0-0 28-0-0
బెల్లపొన్నలు	17-8-0 20-0-0
ఇరవ కాయలు	100-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొత్తవి	6-0-0 8-0-0
చింతపండు	21-8-0 23-0-0
జీలకర్రలు	19-4-0 20-0-0
తెల్లనువ్వులు	52-0-0 53-0-0
పలాతీపలుకుచిన్నవి (నం 1 & 3)	30-0-0
బోధన కక్కిడి (నం 13)	87-8-0
ఆముదాలు	24-0-0 24-4-0
పిద్దకందిపప్పు	33-0-0 34-0-0
చిన్న కందిపప్పు	27-8-0 28-8-0
శనగపప్పు	27-0-0
పెసరపప్పు	37-0-0 38-0-0
మినుపపప్పు	54-0-0 55-0-0
లంకపిండి	27-0-0

16 కేజీల తూణము

గసియాలు	6-0-0 7-8-0
మెంతులు	6-12-0 7-0-0
జీలకర్ర	3-8-0 4-0-0

12 కేజీల తూణము

అల్లం	7-0-0 8-0-0
యెల్లిగడ్డ	2-0-0 3-0-0
వల్కూమాసి	8-12-0

40 కేజీల తూణము

నెయ్యి	100-0-0 110-0-0

రేపే 6-30 గం॥ విడుదల.

గోయల్ సినీ వారి కానుక.

'వచన్'

తారలు: గీతాబాలి, బాలరాజ్, నీరు, రాధాకృష్ణ, రమేంద్రకుమార్.

ఒకే పర్యాయము:

రాయల్ ప్యారడైస్ క్రిష

(ఎయిర్ కండిషన్డ్)

హయిద్రాబాదు. సికింద్రాబాదు. హయిద్రాబాదు.

Trupix. శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

గురుదత్ వారి

మిస్టర్ అండ్ మిసెస్

"55"

తారలు: మధుబాల, గురుదత్, లలితాపవార్.

ఒకే పర్యాయము:

ప్యాలెస్ కమల్ మనోహర్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

Trupix.



అమోఘమైన చికిత్స

తామర - ఎగ్జిమా - గజ్జి

మొదలైన తదితర

చర్మవ్యాధులకు

గత 24 యేళ్ల నుండి ప్రఖ్యాతి గాంచినది.

రింగుజోన్

ఆయింటుమెంటు-లోషను

TELAGU

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-4

ప్రకటన

కల్దారు రూ. 105-170 గ్రేడు మరియు సాధారణ కగుపు జైళ్లలో నహ అకౌంటెంటు -కమ- స్టోర్‌కీపర్ ఉద్యోగాల కొరకై ముస్లిం అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఎన్నిక చేయబడిన అభ్యర్థులు జిల్లాలలో నియమించబడుదురు.

యోగ్యతలు:- మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైన పరీక్ష ఇంకా హెచ్చు యోగ్యతలకు ప్రాధాన్యమివ్వబడును.

2. టి.డబ్ల్యు. అకౌంట్ల విజ్ఞానం, అకౌంట్సు పరీక్ష న్యూనైనవారికి ప్రాధాన్య మివ్వబడును.

వయస్సు:- క్రొత్త అభ్యర్థులైతే వారు 1955 మే 1 వ తేదీ నాటికి 30 ఏండ్ల వయస్సుక లోపుగా ఉండవలెను

ప్రభుత్వ శాఖలనుండి రిపైరుంచి చేయబడిన అభ్యర్థులకు ప్రాధాన్య మివ్వబడును.

తగు అభ్యర్థులు లభించక పోయినట్లయితే అకౌంట్సు అనుభవం ఉన్నట్టి రిపైరైన ప్రభుత్వోద్యోగులను నియమించే విషయంకూడా ఆలోచించబడుతుంది. సూపర్ ఆనువేషన్‌పై రిపైరయి, శారీరకంగా సమర్థులై, 60 ఏండ్ల వయస్సుక లోపుగా ఉన్నవారే దరఖాస్తు పెట్టుకోవలెను. దరఖాస్తులు రీజియనల్ డైరెక్టరు, రీసెర్చి స్కీంటు అండ్ ఎంప్లాయిమెంటు సైఫాబాదు, హైద్రాబాద్ దక్కన్‌కు 1955 ఏప్రిల్ 25వ తేదీ లోపుగా చేరవలెను. అభ్యర్థులు హయ్‌దరాబాదు- దక్కన్ సోమాజీగూడా లో ఉన్న సివిల్‌సర్వీసు హౌస్‌లో 1955 మే 2 వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ కొరకు రావలెను.

హైద్రాబాద్ నగరములో
గొప్ప నాటక ప్రదర్శనము. శరవేగముతో వచ్చుచున్నది.
ఆలసించిన ఆశాభంగము.
శ్రీ వీరభద్ర నాట్యకళామండలివారిచే సమర్పించు
భక్త మార్కండేయ లేక
(యమ గర్వ భంగము)
శక్తి ప్రధానమైనది.
ఆంధ్రదేశములో గొప్ప ప్రఖ్యాతి గాంచిన నటీనటులచే
ప్రదర్శింపబడును.
పౌరాణిక నాటకము ప్రేక్షకుల
మనోరంజనమునకై మధ్యమధ్య గొప్పడ్యాన్సులు కడుపుబ్బ
నవ్వించే హాస్యములుండును.
మీ అభిమాన థ్యేటరులలో వేయబడును.
తేదీకై నిరీక్షించండి.

మధురమైన రుచి, నాణ్యమైన రకము.
పూర్తి విటమినులతో
కూడినవి
చాలచాకధర.
ఎల్లప్పుడు, మరు. ఒకరు చెప్పినారని
కృష్ణా జ్యూస్
ఎ/11. ముషీరాబాద్ రోడ్: హైద్రాబాద్. (ద)
A.A

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్
హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క నిలిపియుంచబడిన సమావేశమును 1955 ఎప్రిల్ 22 వ తేది సా॥ 5-0 గం॥ కార్పొరేషను హాలునందు ఈక్రిందివిషయములు చర్చింపబడును.
1. ఎజెండ నెం॥ 2 తేది 7-4-55 యొక్క 6నుండి 14 వరకు గల విషయములు.
2 ఎజెండ నెం॥ 3 తేది 13-4-55 యొక్క 15 నుండి 28 వరకు గల విషయము లు చర్చింపబడును.
ప్రేమ్‌చంద్
మునిసిపల్ సెక్రటరి

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి
పక్షిరాజా స్టూడియోవారి
'ఆజాద్'
తారలు:- దిలీప్‌కుమార్, మీనాకుమారి, ఓంప్రకాశ్;
ప్రభాత్ ప్లాజా
హయ్‌దరాబాదు సికింద్రాబాద్
Cima- రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి 5 వ వారం. నేటిరాత్రి
ఫిల్మిస్థాన్ వారి
"నాగిన్"
తా:- వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జీవన్, సుశీల.
దిల్‌షాద్ హయ్‌దరాబాదు.

EDITED PRINTED AND PUBLISHED BY U. NAROTHAM REDDY M.A. FOR THE GOLKONDA PUBLICATIONS LTD. AT GOLKONDA PRESS, SYFABAD.

బాలపక్షవాతవ్యాధి
నివారణకు దివ్యౌషధం

"బాలపక్షవాతనివారణకు అద్భుతంగా పనిచేస్తున్న టీకాలమందు" అని ఈ మధ్యనే బ్రిటిషు ఆరోగ్య సంస్థవారు "సాల్క్ టీకాలమందు" నుగురించి ప్రకటించారు. ఈ వ్యాధిగ్రస్తులలో సుమారు 80 నుంచి 90 శాతం కరకు గాది పక్షవాతగుణమిచ్చిందనే వార్త అత్యంత ఉత్సాహ జనకంగా వుందన్నారు.

ఇదే పౌషధంగురించి అమెరికా వైద్య సంఘాధ్యక్షుడు డా॥ డ్వైట్ మురే "వైద్య శాస్త్రచరిత్రలో అతి అమోఘఔషధాలలో ఒకటి" అని సాల్క్ ఔషధాన్ని అభివర్ణించాడు. పెద్దవారికంటె ముందుగా బాలలకు ఈ మందును ఉపయోగించి, వారిని ఘోరమైన పక్షవాత వ్యాధినుండి కాపాడవలసిందనికూడా ఆయనకోరాడు.

బాలపక్షవాతవ్యాధికి దివ్యౌషధంగా ప్రస్తుతింపబడుతున్న సాల్క్ టీకాలమందు నుండు డా॥ జోనస్ ఇ. సాల్క్ కనిపెట్టాడు. ఈయనవయస్సు 40 సంవత్సరాలు. సాల్క్ టీకాలమందు సుమారు 90 శాతం విషయంలో దక్కుగా సుగుణమిస్తుందని ఈ నెల 12 వ తేదీన మిషిగన్ వైద్యకళాశాల ఆచార్యుడు డా॥ థామస్ ఫ్రాన్సిస్ ప్రపంచానికి తెలియపరచాడు.

సాల్క్ టీకాలమందు కనిపెట్టబడినతరువాత గత వేసవి కాలంలో అమెరికాఅంతటా అనేకమందికి వాడబడింది. పక్షవాతం చాలా తీవ్రంగా వచ్చినవారివిషయంలోకూడా ఈ మందు దక్కుగాదనచేసినట్లు కార్యకారులు కనిపిస్తున్నాయి.

"ఈ మందుతో బాలలకు టీకాలు వేస్తే వారిని పక్షవాతవ్యాధి నుండి రక్షించగలమనడంలో సందేహంలేదు" అని డా॥ సాల్క్ అన్నాడు.

సాల్క్‌టీకాలమందు కనుగొనబడ్డ తరువాత దానిని వ్యాధిగ్రస్తులమీద ప్రయోగించాడు. సుగుణాలను తెలుసుకోడానికి శ్రద్ధవట్టిన డా॥ ఫ్రాన్సిస్ దానిని గతసంవత్సరం 440,000 మంది అమెరికన్ బాలలమీద ప్రయోగించాడు.

సాల్క్‌టీకాలమందుపలప్రదంగా పనిచేస్తున్నదనే వార్తను ఆయన రేడియో, టెలివిజన్‌లలో 400 మంది శాస్త్రవేత్తల సమక్షంలో ప్రకటించాడు.

బాలపక్షవాతనివారణ సంఘంవారి ఆధ్వర్యాన ఈ మందు అమెరికాఅంతటా పెద్దపెట్టున వాడబడుతుంది.

గతవేసవిలో డా॥ సాల్క్ కనిపెట్టిన ఈ మందు సుగుణకాలను పరిశీలించడానికి మిషిగన్ విశ్వవిద్యాలయంవారు పూనుకున్నారు. బాలపక్షవాతసంఘంవారు, ప్రయోగవ్యక్తులు బ్యాటరీస్తులు తదితరులు ఈ మహాకార్యానికి ధనసహాయంచేశారు.

సాల్క్‌మందును మొదట అనుమన్నట్లు మూడుసార్లుకాక, రెండుసార్లు టీకాలు వేయాలనీ, అందువల్ల అమెరికాలో 1 కోటి 80 లక్షల మందికి బదులు 2 కోట్ల 70 లక్షలమందికి యివ్వడానికి తగినంతమందు లభ్యంగా వున్నదనీ డా॥ సాల్క్ అన్నాడు. వచ్చేనెలలో ఈ టీకాలు వేయడము ప్రారంభమవుతుంది.

సాల్క్‌మందుతో టీకాలు వేస్తే స్వల్పంగారియాక్షన్ వస్తుందనీ, ఎక్కువగా రియాక్షన్ వచ్చిన సందర్భాలు ఏవీలేవని డా॥ ఫ్రాన్సిస్ తన నివేదికలో వెల్లడించాడు.

టీకాలువేసిన 5 నెలల తరువాత సాల్క్‌మందు పటుత్వం కొంచం తగ్గినప్పటికీ, గుణం యిస్తూనేవుంటుంది.

సాల్క్‌మందుతో టీకాలు వేసిన ఒక బాలుడు బాలపక్షవాతంచేత మరణించాడు. అయితే అందుకు ప్రత్యేక కారణాలున్నాయని వైద్యులన్నారు.

టీకాలువేయబడిన 440,000 మంది బాలల్లో 33 మందికి వ్యాధివచ్చింది. టీకాలువెయ్యనివారిలో 115 మందికి వ్యాధివచ్చింది.

పక్షవాతంవచ్చినతరువాత ఉపయోగించినాకూడా ఇది గుణమిస్తుందని డా॥ సాల్క్ అన్నాడు.

ఒక వ్యక్తికి టీకాలువేస్తే అతడు బాలపక్షవాత వ్యాధిగ్రస్తులతో నన్నిహితంగా వున్నప్పటికీ అతడికి వ్యాధి అంటడం సాధారణంగా జరుగదు. టీకాలువెయ్యబడిన 223 మంది బాలల్లో ఒక బాలుడికి మాత్రమే అతడి కుటుంబంలో జరోకరిద్వారా అది సోకింది.

ఈ దివ్యౌషధం గుణకాల పరిశీలనకు మొత్తం 18,29,916 మంది బాలలను ఉపయోగించారు.

గ్రామ వార్తలు

అంకుశాపుర పాఠశాల

జనగాము, ఏప్రిల్ 15

జనగాము తాలూకా అంకుశాపుర గ్రామములో నుమారు 40 సంవత్సరములనుండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వుంటున్నది. కాని కొన్ని క్లిష్ట పరిస్థితులవలన పాఠశాలకీర్తిదశనొంది పూర్తిగా అడగంటు స్థాయి నొందినది. అందుకుగాను పురజనులు శ్రీ జి.యాదారెడ్డి [సమయోపాధ్యాయుని] ప్రబోధముచే మేల్కొని పాఠశాలని స్థాణమునకై పూనుకొనినారు.

పాఠశాల వార్షికోత్సవము చేర్యాల మండల గిరిజనావర్గ అభ్యర్థ్యానయ ప్రకటము గ జరుపబడినది. ఈ గ్రామమునకు సమీపమున నుండు తరిగొప్పుల పాఠశాల విద్యార్థులతో ఆటల పోటీలు జరుపబడినవి.

ఆదినమే పాఠశాల ఉపాధ్యాయులైన శ్రీ ఎ. జ లీలు, శ్రీ డి. యాదారెడ్డి మొదలగువారి అమితకృషిచేత పరస్పతీ నిలయమును నొక గ్రంథాలయమును కూడ స్థాపించారు.

"భువనగిరి తాలూకా కార్మిక సంఘం"

భువనగిరి, ఏప్రిల్ 15

భువనగిరి తాలూకా కార్మికసంఘం ఏప్రిల్ 10 వ తేదీన రిజిష్టర్డు అయినది. ఈ సంఘము తాలూకాలో నుండు కార్మికులందరిని సమీకరించి వారివారి కష్టములను దూరముచేయుటకు ప్రయత్నించును. దీనికి ఈక్రింది వారు కార్యవర్గముగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:- టి. అంజయ్యగారు, ఉపాధ్యక్షులు:- పి. హన్మంతరావు, డాక్టర్ పద్మశేయ్య; మైనర్ సారాజాగారలు, ప్రధాన కార్యదర్శి:- జి. లక్ష్మయ్యగారు, కార్యదర్శులు:- కె. రాజరత్నం పి. జగన్నాథంగారలు కోశాధికారి:- బి. రంగయ్యగారు. మరియు 18 మంది సభ్యులు కార్యవర్గమునకుతీసుకోబడిరి. ఇందులోమిల్లుకార్మికులు, హమాలీలు, బండ్లయూనియన్, సుమస్తాలనంఘం, మోటార్ యూనియన్ అనుబంధ సంస్థలు కలవు.

సూర్యాపేట జాతీయ విద్యార్థి సంఘం

సూర్యాపేట, ఏప్రిల్ 13

సూర్యాపేట తాలూకా జాతీయ విద్యార్థిసంఘ వార్షికోత్సవము యీ నెల 12వ తేదీన శ్రీ రాజచంద్రరావు గారి అధ్యక్షతన సాక గాంధీపార్కులో జరిగింది. ఉత్సవం ప్రారంభించుచు డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు విద్యార్థుల బాధ్యతలు, వారి స్వాతంత్ర్యోద్యమ సమయములో నొనరించిన కృషిని తెలియచేయుచు నల్లగొండజిల్లాలోని వివిధ శిల్పకళను గూర్చి తెలియజేసిరి. కర్వాల శ్రీ కె. చామోదర్ రెడ్డిగారు తమ ఉపన్యాసములో ప్రపంచంలోని వివిధ కళలను గూర్చి తెల్పారు. మరికొందరు కూడ ఉపన్యసించిరి.

సర్వోదయ సమావేశం

మహబూబాబాద్, ఏప్రిల్ 19

హరిజన సేవాసంఘ ఆధ్వర్యంలో ఈనెల 15 వ తేదీన కాళ్ళపూనవల్లిలో సర్వోదయ సమావేశం జరిగినది. డా॥ గోపాల్ రావుగారు అధ్యక్షత వహించారు. కె. వెంకటరంగాచారి తదితరులు అస్పృశ్యత, గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి మాట్లాడారు.

హరిజన బాలురకు బండ్లువంటిపెట్టబడినవి.

స్థానిక హరిజనులు సమావేశకర్తలకు తమఇబ్బందుల తెలుపుకున్నారు. గృహాల నిర్మాణానికై ప్లాట్లుఇప్పించవలసిందిగా కోరారు.

(ఎ.ఎస్.ఎస్)

హిందీ సభ

మహబూబ్‌నగరం, ఏప్రిల్ 16

ఏప్రిల్ 14 వ తేదీ సాయంత్రము 7 గంటలకు మహబూబ్‌నగరంలోని రామమందిరంలోని హాలులో స్థానిక హిందీప్రేమీమండలి యాజమాన్యంలో గొప్ప బహిరంగసభ జరిగెను. హయిదరాబాద్ రెవెన్యూశాఖ మంత్రి శ్రీ వట్టెల్ల హనుమంతరావుగారుసభకు అధ్యక్షత వహించిరి. హయిద్రాబాద్ హిందీ ప్రచారసంఘం కార్యదర్శి శ్రీ ఆంజనేయశర్మగారు స్టేట్ లో నూ, ముఖ్యంగా మహబూబ్‌నగరంలోనూ జరుగుతున్న పనిని వివరంగా తెలియజేసిరి.

లంబాడీలఇండ్లు పరశురామప్రీతి

వరంగల్, ఏప్రిల్ 13

వరంగల్ తాలూకా బుర్హాన్‌పల్లి గ్రామ సివారులోన లంబాడీలయిండ్లు 11 వ తేదీన సాయంకాలము 4 గంటలకు ప్రమాద వశాత్తు అగ్ని రగుల్కొని గొర్రెలు-కోళ్ళు-నగదురూపాయలు-ధాన్యం బట్టలతోసహా మొత్తం యేమీ మిగలకుండా కాలిపోయినవి. నిరి అయిన వీరి సౌకర్యంలేందున త్వరగా వల్లార్చ లేకపోయినారు ఈనాల్గు కాలినయిండ్లనష్టము సుమారు 8 వేలు.

శ్రీమతి నంగెంలక్ష్మిబాయి

హయిద్రాబాదు, ఏప్రిల్ 19

విద్యాశాఖమంత్రిణి శ్రీమతి నంగెంలక్ష్మిబాయి ఏప్రిలు 21 న వరంగలుపర్యటనకు వెళ్ళగలదు. వరంగలు నార్కట్లపల్లి రాయగిరి భోనగిరుల మధ్యలోంచి హయిదరాబాదుకు ఏప్రిలు 23 వ తేదీన వాపస్ రాగలరు.

[యు. పి. ఐ]

రేడియో
హైద్రాబాద్
గురువారం ఏప్రిల్ 21
(411.0 మీటర్లు 730 కిలోసై

ఉ॥ 6-50 సుప్రభాత్ (ర) 6-55 కార్యక్రమ నమీక్ష 7-00 తె. వా. 7-15 బి. బాలసుబ్రహ్మణ్య భాగవతార్ 7-45 భజన్ 8-00 అం. వా. 8-15 హిం. వా. 8-30 క్వర్బన్ హుసేన్: ఖయాల్, దేవగాంధారి 8-45 లాఇమతి: భజన్ 9-00 *ప్రసారసమాప్తి.

మ॥ 12-30 *పైయాజ్‌ఖాన్, డి. వి. కలూప్‌కర్ (ర) 12-50 మ. వా. 1-00 శ్రీసంసార్ (ర 1-45 నాదస్వరం (ర) 1-50 తె. వా. 2-00 *ప్రసార సమాప్తి.

సా॥ 5-30 క్వర్బన్ హుసేన్: ఖయాల్ పూర్వి 6-00 ఘజల్ 6-15 రాజమణి: గీత్ 6-30 సారంగి, పయోలిన్ (ర) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ హాన్స్ అండర్సన్‌కథ 7-00 తె. వా. 7-15 గ్రామ సీమ మీ పొరుగింటి ప్రపంచము; సామాన్యవ్యాధులు నివారణా పాయాలు ప్రసంగము 7-45 కన్నడమున వా. 8-00 తంజావూర్ నాయకులకాలము ప్రసంగము కె. సీతారామయ్య 8-15 క్వర్బన్‌హుసేన్: ఖయాల్ కేదార్ 8-30 ప్రసారగీత్ ఎ (ర) 9-00 అం. వా. 9-15 ఉ. వా. 9-30 రదయుశలను కలిసికొనండి సంగీతరూపకం 10-00 బి. బాలసుబ్రహ్మణ్యభాగవతార్ 10-30* ప్రసారసమాప్తి.

నేటిరాత్రి

స్థానికవార్తలు

రోటరీక్లబ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ బిల్డింగ్స్ ఖయిరతాబాద్‌లో నేడు జరుగగలదు.

(ఎ.ఎస్.ఎస్)

హోల్టు అండ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డా॥ ఎల్.డి.ఖత్రి మెట్రిక్‌లో జరుగబోవు ప్రపంచ ఆరోగ్య సమావేశమునకు వెళ్ళు భారత ప్రతినిధివర్గసభ్యులలో ఒకరుగా ఎన్నుకొనబడినందుకు ఇటీవల అభినందింపబడినారు. ఎ.ఎస్-ఎస్-

శ్రీ హెచ్.సి. హెడా హయిద్రాబాద్‌కు తిరిగి వచ్చారు. వీరు 23 వ తేదీన న్యూఢిల్లీకివెళ్ళగలరు.

(ఎ-ఎస్-ఎస్)

ఆచార్య వినోబా భావే కార్యదర్శి దామోదర్ దాస్ మంత్రాఇబ్రహీంపట్టణం తాలూకా మెడ్‌పల్లిలో భూదాన కార్యకర్తల శిబిరాన్ని ప్రారంభించుటకు ఒరిస్సాలోండిఇక్కడికి వచ్చారు. ఎ-ఎస్-ఎస్

గాయకులు, భజనపరుల పోటీ టోర్నమెంటు కమిటీ

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

ఇటీవల గాంధీభవన్‌లో కార్మిక సంక్షేమ మరియు సాంఘిక సేవల నగర కమిటీ సమావేశం జరిగినప్పుడు స్థానిక గాయకులు మరియు భజనపరుల పోటీ టోర్నమెంట్ కమిటీ ఒకటి ఏర్పరచబడినది. దీనికి ఎ.ఆర్. వీరాస్వామి కార్యదర్శిగా యేర్పరచబడినాడు.

నారిజనులలో సాంఘిక సాంస్కృతిక స్థాయి ని హెచ్చించుటకు యీ కుండలులు కృషిచేయగలవు.

(ఎ.ఎస్.ఎస్.)

23 క్రేడ్ యూనియన్ల రిజిస్ట్రేషన్ రద్దు

హయిద్రాబాద్, ఏప్రిల్ 19

కడు అస్తిత్వాన్ని నిరూపించుకొనలేక పోయినందున 23 ట్రేడ్ యూనియన్‌ల రిజిస్ట్రేషన్ రద్దు చేయబడినది. ఈ రిజిస్ట్రేషన్ రద్దుచేయబడినవానిలో టెలిఫోన్ డిపార్టుమెంట్ వర్కర్స్ యూనియన్ యూనివర్సిటి కార్మిక సంఘం, ఎమ్ ఇ ఎస్ ఎంప్లాయీస్ యూనియన్, కాజ్‌గ్లాస్ వర్కర్స్ యూనియన్ పాస్‌మర్చంట్స్ యూనియన్‌లు కలవు. (యు. పి. ఐ)

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, ఏప్రిల్ 19

ప్రారంభం	33.13
ముగింపు	33-13

గోవాకార్యకర్తల అరెస్టు
బెల్గాం, ఏప్రిల్ 19
శ్రీమతి సింధుతాయి దేశ్‌పాండే మరి ఎనభయిమంది జాతీయకాంగ్రెస్ కార్యకర్తలు పోర్చుగీస్ పోలీసులచే మాపుసా సమీపంలో అరెస్టుచేయబడినారు.
ఈ సమాచారాన్ని జాతీయగోవా కాంగ్రెస్ అందిస్తున్నది.
(యు. పి. ఐ.)

పెన్సింగ్ నార్గే జీవిత చరిత్ర
డార్జిలింగ్, ఏప్రిల్ 19
పెన్సింగ్ నార్గే పేరుగల షేర్పా ఉల్మాకా ఇంగ్లీషులో వ్రాసిన జీవిత చరిత్ర 'ఎవరెస్టు మనిషి' అనేది ఈనెల వత్సరం మే నెల ఆఖరులో యు. కె. లో విక్రయానికి పెట్టబడగలదు.
ఈ ఇంగ్లీషు గ్రంథము నార్వేజియన్ భాషాంతరీకరణ గూడా మే నెలలో విడుదల అవుతుంది.
(యు. పి. ఐ.)

నీలకంఠ
[హిందీ]
ఇండియా ప్రఖ్యాత రచయిత
కిషన్‌చందర్ మరియు ఝూటేఖాబ్
[ఉరుదు]
పేరొందిన హాస్యనటులచే
రచన: షౌకత్ థాకవి.
తా: ఫరీద్ అండ్ వసీమ్, షమ్సుహమీద్, ప్రేమి,మాధురు
హసీమ్, గోపాల్, అలి, అల్ మజీద్, గాస్ బొరంగబాది,
మరియు మోహన్ సిన్హా.
ఖవ్వాలి
ప్రఖ్యాత ఆర్టిస్టుల చే
ఫరీద, వసీమ్, అండ్ పార్టి
డ్యాన్స
గోపాల్ రాజ్ భట్
బ్యాక్‌గ్రౌండు, ఆర్కెస్ట్రాల్ మ్యూజిక్‌తో
1955 ఏప్రిల్ 23వ తేది శనివారము సా॥ 6-30 గం॥
మరియు
1955 ఏప్రిల్ 24వ తేది ఆదివారము
స్త్రీలకు మాత్రమే.
లేడి హైదరి క్లబ్
బషీర్ బాగ్ హైద్రాబాద్ ద.
ప్రవేశరుసుము:- రు. 5/-, 3/-, 2/-, 1/-
ది. రఫీఅహమద్ కిద్వాయ్ మెమోరియల్ ఫండ్ సహాయార్థము
ది. ఇండియన్ ఆర్టు సొసైటి వారి కానుక
దర్శకత్వము:- గాస్ మొయినుద్దీన్ సమద్ అండ్ ప్రేమి

నేటిరాత్రి నేటిరాత్రి
రోహిణి వారి
"బీదలఆస్తి"
(తెలుగు)
చిత్ర సికింద్రాబాదు. సాగర్ హయ్‌దరాబాదు.
(Cima) పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి
...సారథి చిత్రం...
రోజులు మారాయి
నాగేశ్వరరావు, రేలంగి, జానకి, సి.యస్.ఆర్
CH. PRASAD
దీపక్ మహల్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి
హయ్‌దరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.
Cima. ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.